PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 309 | విజయవాడ, బుధవారం 11 జూన్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 11 June 2025 | Rs

ఇప్పటికీ భయాందోళనలే..

జమ్ముకాశ్మీర్‌లోని ఊరీ గ్రామంలో బాధితులను పరామర్శించి, ఓదార్చిన సిపిఎం బృందం

7

ఖరీఫ్‌కు ముందుగానే సాగునీరు

తుపాను ముప్పు తప్పించడమే లక్ష్యం • వ్యవసాయశాఖపై సమీక్షలో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఖరీఫ్ పంటకు ముందుగానే సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. వ్యవసాయశాఖపై మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను బారి నుండి ఖరీఫ్ పంటను కాపాడుకునేలా నీటి విడుదల ఉండాలని చెప్పారు. ముందుగా నీరు ఇస్తే పంటలు మందుగానే చేతికొస్తాయని, ఫలితంగా తుపాన్ల వల్ల పంటనష్టం తప్పుతుందని సిఎం అన్నారు. 365 రోజులు సాగు భూములు పచ్చగా ఉండేలా చూడాలని, దీనికోసం మూడు పంటల విధానం తీసుకురావాలని చెప్పారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టాల్లో 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం వంటి జిల్లాల్లో నాలుగు నెలలు సాగుచేసి ఎనిమిది నెలలు వదిలేస్తున్నారని, దీనివల్ల భూసారం దెబ్బతింటోందని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని 141 మండలాల్లో పంటలసాగు జరిగేలా రైతులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. వీటిలో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని, వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. వరిలో అధిక డిమాండు ఉన్న సన్నరకాలను పండించేలా రైతులను ప్రోత్సాహించాలని చెప్పారు. రైతుకు ఆదాయం పెరిగేలా అధికారుల చర్యలు ఉండాలని వివరించారు. వరిలో అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సూచించారు. రైతుల పొలం మధ్యలో వెడల్పుగా అదనపు గట్టు వేసేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ గట్లను ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేయాలని సూచించారు, దీంతోపాటు వరిపంటు చుట్టుపక్కల ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగయ్యేలా చూడాలని తెలిపారు. ఎరువులు పురుగుమందుల వినియోగాన్ని 35 లక్షల టన్నులకు తగ్గించాలని పేర్కొన్నారు. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలని తెలిపారు. ఈ సీజన్లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, కృష్ణాజిల్లాల్లో భూములకు సాగునీరు ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. జులై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. గత 20 ఏళ్లలో రాష్ట్రం 14 తుఫాన్లు ఎదుర్కొందని, వీటిల్లో ఐదు తుఫాన్లు అక్టోబరులోనూ, ఆరు తుఫాన్లు నవంబరులోనూ, మూడు తుఫాన్లు డిసెంబర్లో ప్రభావం చూపాయని వివరించారు. అక్టోబర్లో వచ్చే తుపాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాల్లో నష్టం కలిగించాయని వివరాలు సిఎంకు అందించారు.

'సుపరిపాలన-స్వర్ణాంధ్ర' పేరుతో రేపు రాష్ట్ర స్థాయి వేడుక

ఏడాది పాలనపై అమరావతిలో భారీ బహిరంగ సభ

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి ఈ నెల 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రోజును 'సుపరిపాలన - స్వర్ణాంధ్ర' పేరుతో ప్రభుత్వం రాష్ట్ర పండగగా నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి నెంబరు 1137ను మంగళవారం విడుదల చేసింది. అదేరోజు సాయంత్రం ఎంపిలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత అధికారులు, హెచ్‌ఒడిలతో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 12న అమరావతిలో బహిరంగ సభ నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఇదే అంశంపై సిఎం చంద్రబాబు.. ఎంపి, ఎమ్మెల్యేలతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలనపై బహిరంగ సభలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ప్రకటన చేయడంతోపాటు రానున్న నాలుగేళ్ల పాలనా కాలంలో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై దిశా నిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏడాది పాలన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలందనూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ క్రూర అణచివేత ఆపాలి

- ఢిల్లీలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన • విద్యార్థి నేతల అరెస్టు

7

పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు అంగీకారం

- కంపెనీల ప్రతినిధులతో రైతు సంఘాల చర్చలు

2

మోడీ సేవలో రాష్ట్ర ప్రభుత్వం

- చిత్తశుద్ధి ఉంటే ప్రధానితో విశాఖ ఉక్కును ప్రైవేటీకరించబోమని ప్రకటింపజేయాలి • సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసి యోగాంధ్ర పేరుతో మోడీ మెప్పు పొందేందుకు ప్రయత్నిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శారీరక, మానసిక ఉల్లాసానికి తోడు ప్రజారోగ్యానికి యోగా ఉపకరిస్తుందని, యోగాంధ్ర పేరుతో ఈ నెల 21న ప్రధాని మోడీ మెప్పు కోసం విశాఖపట్నంలో కోటి మందితో యోగా కార్యక్రమాన్ని తలపెట్టడంపై తీవ్రంగా స్పందించారు. ప్రజలందరూ సమస్యలతో సతమతమవుతున్నారని, పొగాకుకు గిట్టుబాటు ధర లేక, నిరుద్యోగం, ఉపాధి, కనీస వేతనాల వంటి సమస్యలు వెంటాడుతుంటే.. యోగాంధ్ర పేరుతో కాలక్షేపం తగదని హితవు పలికారు. ఈ ఏడాది పొగాకు రైతుకు 50 శాతం లోగ్రేడ్ దిగుబడి రాగా.. లోగ్రేడ్ కొనుగోలు చేయకపోవడం వల్ల బేరన్‌కు రూ.ఏడు లక్షల నుంచి రూ.ఎనిమిది లక్షల వరకు నష్టం వస్తుందన్నారు. వాస్తవానికి శ్రమజీవులకు యోగాతో పనిలేదని, వారి శ్రమకు తగ్గ ఫలితం పొందినప్పుడే మానసిక ప్రశాంతత పొందుతారని పేర్కొన్నారు. తాను సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామాన్ని సందర్శించగా ఉదయం 6:30 గంటలకే ఉపాధి కార్మికులు ఐదు కిలోమీటర్ల పనికి కాలి నడకన వెళ్లారని, మరికొందరు అడ్డా కార్మికులు ఏడు గంటలకల్లా క్యారేజీలు సర్దుకుని ఒంగోలుకు బయలుదేరారని చెప్పారు. ప్రభుత్వానికి నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. యోగాకు తాము వ్యతిరేకం కాదని, అవసరమైతే గ్రామ గ్రామానికి యోగా కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన శిక్షకులను నియమిస్తే నిరుద్యోగ సమస్య కూడా పరిష్కారమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నాలుగేళ్లుగా విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమానికి తెరదించేలా ఈ నెల 21న ప్రధాని పర్యటన సందర్భంగా 'విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు' అని మోడీతో ప్రకటన చేయించాలని హితవు పలికారు. పి4 పేరుతో పది శాతం ఉన్న కార్పొరేట్ కంపెనీలు 20 శాతం జనాభా అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉగాది నాడు బంగారు కుటుంబం పేరుతో మేఘ కంపెనీ నాలుగు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించిందని, ఆ కంపెనీకి దాతృత్వం ఉంటే పోలవరం ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులకు కనీసం వెయ్యి రూపాయలు వేతనం పెంచిందా? అని ప్రశ్నించారు. పాలకపక్షాలకు రాజకీయ చిత్తశుద్ధి అవసరమని సాక్షి మీడియా అంశంపై ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు స్పందించారు. గత కొంత కాలంగా రాజకీయాల్లోకి మహిళల ప్రస్తావన తేవడం, వారిపట్ల జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. మహిళలను అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తాము ఖండించామని, ఇటువంటి వ్యాఖ్యలు ఏ రాజకీయ పార్టీ గానీ, వ్యక్తులు గానీ చేయడం క్షమార్హం కాదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

17న పాలస్తీనా సంఘీభావ దినం

- వామపక్షాల పిలుపు

న్యూఢిల్లీ : జూన్ 17న పాలస్తీనా సంఘీభావ దినంగా పాటించాలని ఐదు వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా,సిపిఐ(ఎంఎల్)-లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్యలు మంగళవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. గాజాలోని పాలస్తీని యన్లపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. 20 మాసాలకు పైగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో 55వేలమందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని, వీరిలో మహిళలు, చిన్నారులే అధికారంగా ఉన్నారని తెలిపారు. ఆస్పత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ ఉద్దేశ్యపూర్వకంగా నాశనం చేశారని, ఇది జాతి నిర్మూలన కన్నా తక్కువేమి కాదని పేర్కొన్నారు. అంతర్జాతీయ జలాల్లో ఫ్రీడమ్ ఫ్లోటిల్లాకు చెందిన మాడ్‌లీన్ ఓడపై ఇజ్రాయిల్ జరిపిన దాడిని కూడా వామపక్ష నేతలు తీవ్రంగా ఖండించారు. అదుపులోకి తీసుకున్న అంతర్జాతీయ వలంటీర్లం దరినీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరిని అవలంబించడం పట్ల వీరు ఆందోళన వ్యక్తం చేశారు. వలసవాద వ్యతిరేక సంఘీభావం, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతునిస్తూ భారత్ సుదీర్ఘకాలంగా అనుసరిస్తూ వచ్చిన వలసవాద వ్యతిరేక, జాతి విమోచన ఉద్యమాలకు మద్దతు ఇచ్చే విదేశాంగ విధానం నుండి వెనక్కి తగ్గడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పాలస్తీనా ప్రయోజనాలకు ఇప్పటివరకు మన దేశం ఇచ్చిన చారిత్రక మద్దతుకు అనుగుణంగా భారత ప్రభుత్వం సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా ప్రజకు సంఘీభావం ప్రకటించి, ఇజ్రాయిల్‌కు సైనిక, భద్రతా సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతను, యుద్ధ నేరాలను ప్రభుత్వం ఖండించాలని సూచించారు. మారణకాండ, వివక్ష ఆక్రమణలకు వ్యతిరేకంగా 17న జరగనున్న సంఘీభావ ప్రదర్శనల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని, భారత్ వాణిని ప్రపంచవ్యాప్తంగా వినిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కొమ్మినేనికి 14 రోజులు రిమాండ్

ప్రజాశక్తి - గుంటూరు ప్రతినిధి/ మంగళగిరి

సాక్షి టీవీ ఛానల్ డిబేట్‌లో రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును గుంటూరు జిల్లా మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం హాజరు పరిచారు. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం ఆయనను గుంటూరు జిల్లాజైలుకు తరలించారు. కొమ్మినేనిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్టు కింద కేసు నమోదు చేయడాన్ని జడ్జి అభ్యంతరం వ్యక్తం చేశారు. డిఎస్‌పితో పాటు ఇతర అధికారులకు మెమోలు ఇచ్చి వివరణ కోరాలని జడ్జి ఆదేశించారు. అయితే సమాజంలో అశాంతి, ఉద్రిక్తతలను రెచ్చగొట్టేం దుకు నేరపూరిత కుట్రతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తనకు వయస్సు రీత్యా జైలులో మంచం, దిండు ఇప్పించాలని జడ్జిని కొమ్మినేని కోరారు. జైలు నిబంధనల మేరకు సౌకర్యాలు ఉంటాయని జడ్జి స్పష్టం చేశారు.

రాజధాని వాసుల నిరసన

కొమ్మినేని శ్రీనివాసరావును మంగళగిరి కోర్టులో హాజరు పరుస్తున్నారని తెలిసి రాజధాని రైతులు, జెఎసి నాయకులు కోర్టు వద్ద నిరసన తెలిపారు. కోర్టు బయట అమరావతి జెఎసి నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

పెళ్లి చేసుకోమన్నందుకే హత్య

- ఇంటర్ విద్యార్థి హత్య కేసులో నిందితుడు అరెస్టు
- సిఐ సస్పెన్షన్

ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం జిల్లాలో సంచలనం రేపిన ఇంటర్ విద్యార్థి హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి పి.జగదీష్ మంగళవారం విలేకరులకు వెల్లడించారు. ఈ నెల ఏడున అనంతపురం జిల్లా కేంద్రం రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థి తన్మయి కూడేరు మండలం గొట్కూరు అటవీ ప్రాంతంలో హత్యకు గురయ్యారు. కేసు ఛేధింపుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినిని హత్య చేసిన నరేష్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మూడు నెలలుగా తన్మయి తల్లిదండ్రులు చేపడుతున్న ఇంటి నిర్మాణ పనులకు బేల్దారిగా నరేష్ వెళ్తుండేవాడు. ఈ క్రమంలో తన్మయి, నరేష్ మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. నరేష్‌కు ఇది వరకే పెళ్లి కావడంతో తన్మయిని పెళ్లి చేసుకోవడానికి ఇష్టపడలేదు. ఈ విషయమై ఇద్దరూ మాట్లాడుకునేందుకు కూడేరు మండలం గొట్కూరుకు వెళ్లారు. తనను పెళ్లి చేసుకోవాలని తన్మయి పట్టుబట్టడంతో ఆమె తలపై బీరుబాటిల్‌తో నరేష్ దాడి చేసి హత్య చేశాడు. తమ కూతురు కనిపించడం లేదని ఈ నెల నాలుగున పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఈ నెల ఏడున గొట్కూరు అటవీ ప్రాంతంలో ఓ యువతి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు యువతిని తన్మయిగా గుర్తించారు. నిందితుడికి సంబంధించిన ఆస్తులన్నింటినీ అటాచ్ చేస్తున్నట్లు ఎస్‌పి ప్రకటించారు. ఆ కుటుంబానికి అందే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసేలా అధికారులకు సిఫార్సు చేశామన్నారు. నిందితునికి త్వరితగతిన శిక్ష పడేలా చూస్తామని ఎస్‌పి తెలిపారు.

సిఐ సస్పెన్షన్

కేసు విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అనంతపురం వన్‌టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎస్‌పి తెలిపారు. తమ కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే దర్యాప్తు చేపట్టకుండా నిర్లక్ష్యం చేసిన కారణంగా సిఐను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

చేయి వేయాలంటే భయపడాలి

- సిఎం చంద్రబాబు ఆదేశం

3

గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను ఎపిపిఎస్‌సి విడుదల చేసింది. ఈ ఏడాది మే 3 నుంచి 9వ తేదీ వరకూ జరిగిన మెయిన్స్ రాత పరీక్ష ఆధారంగా గ్రూప్-1 సర్వీసు పరిధిలోకి వచ్చే పోస్టులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన, ఇంటర్వ్యూలు ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు ఎపిపిఎస్‌సి కార్యదర్శి పి రాజాబాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 4 వేల మందికిపైగా అభ్యర్థులు హాజరవగా, పరీక్షలు పూర్తయిన నెలరోజుల లోపే ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాల కోసం www.psc.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన, ఇంటర్వ్యూలు, స్పోర్ట్స్ కోటాలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన విజయవాడలోని మహాత్మాగాంధీ రోడ్డులో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా న్యూ హెచ్‌ఒడి బిల్డింగ్‌లో ఉన్న ఎపిపిఎస్‌సి కార్యాలయంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో అభ్యర్థుల ప్రాధాన్యత, అర్హతలు నిర్ణయించడానికి ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఈ నెల 17న జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వ్యక్తిగతంగా కాల్ లెటర్స్ పంపనున్నట్లు పేర్కొన్నారు.

కారును ఢీకొన్న వ్యాన్

- ముగ్గురు మృతి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలోని జాతీయ రహదారి ఎత్తు రాళ్లపాడు గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రం బ్రహ్మపురం రాధాకృష్ణ వీధికి చెందిన డ్రైవర్ గోకుల్ పండా (33), మిసినిపూర్‌కు చెందిన సుశాంత్ కుమార్ శబత్ (42), అతని కుమార్తె సంతోషి శబత్ (3) కారులో విశాఖపట్నం సింహాచలం ఆలయానికి వెళ్లి తిరుగువస్తుండగా మార్గంమధ్యలో ఎత్తురాళ్ళ పాడు సమీపంలో బహిర్భూమికి కారు నిలుపుదల చేశారు. అదే సమయంలో లగేజ్ మినీ వ్యాన్ కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, తండ్రీకుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాకుళం జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ ముగ్గురూ మరణించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న నిరసనలు

- లాస్ ఏంజెల్స్‌కు మెరైన్ బలగాలు
- తీవ్రంగా నిరసించిన కాలిఫోర్నియా గవర్నర్
- చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

లాస్ ఏంజెల్స్ : సరైన పత్రాలు లేని వలసదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై లాస్‌ఏంజెల్స్‌లో వరుసగా నాలుగవ రోజు కూడా నిరసనలు, ఆందోళనలు కొనసాగాయి. పరిస్థితులను అదుపులోకి తెచ్చే పేరుతో ఇప్పటికే రంగంలోకి దిగిన దాదాపు నాలుగు వేల మంది నేషనల్ గార్డ్ బలగాలకు తోడుగా మెరైన్ బలగాలను మోహరించాల్సిందిగా ట్రంప్ తాజాగా ఆదేశించారు. దాంతో దాదాపు 700మంది మెరైన్లు లాస్ ఏంజెల్స్ వీధుల్లో విధుల్లోకి దిగారు. ఈ చర్య పట్ల కాలిఫోర్నియా గవర్నర్ తీవ్ర నిరసన తెలిపారు. ఈ మోహరింపు అధికార దుర్వినియోగమని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని గవర్నర్ గవిన్‌న్యూసమ్ హెచ్చరించారు. లాస్‌ఏంజెల్స్‌లో సోమవారం రాత్రంతా ఆందోళనకారులు శాంతియుతంగా తమ నిరసనలను కొనసాగించారు. అయినా మంగళవారం ఉదయానికల్లా మెరైన బలగాలు రంగంలోకి దిగాయి. ఇక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనే శక్తి రాష్ట్ర బలగాలకు వుందని కాలిఫోర్నియా డెమొక్రాట్ నేతలు తెలిపారు. ఈ బలగాలు దాదాపు 60రోజుల పాటు లాస్ ఏంజెల్స్‌లో వుంటాయని భావిస్తున్నారు.

గంగరేగువలసకు కేన్సర్

- పదుల సంఖ్యలో మృతి
- మంచం పట్టిన మరో 20 మంది
- బయటకు చెప్పేందుకు జంకుతున్న ప్రజలు

గంగరేగువలస గ్రామం

ప్రజాశక్తి - కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా)

నిత్యం పంటలతో సస్యశ్యామలంగా ఉండి, సిరిసంపదలు, పాడి పంటలకు లోటులేని గ్రామం. మారిన కాలానుగుణంగా అభివృద్ధి దిశగా ముందడుగు వేసిన ఊరు. సంపూర్ణ ఆరోగ్యంతో జీవించిన జనం. ఇదంతా ఒకప్పుడు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. గత రెండు మూడేళ్ల నుంచి కేన్సర్ భూతం ఆ గ్రామాన్ని కమ్మేసింది. ఇప్పటి వరకూ పదికి పైగా మరణాలు, 20 మంది వ్యాధిగ్రస్తులతో మంచానపట్టింది. కేన్సర్ సోకిన బాధితులు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టలేక మృత్యువాతపడు తున్నారు. ఇదీ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని గంగరేగువలస పంచాయతీ దుస్థితి. గంగరేగువలస పంచాయతీ పరిధిలోని స్వామినాయుడు వలస, గంగరేగువలస, చినగంగరేగు వలస గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో 600 కుటుంబాలు, 2500 మంది నివస్తున్నారు. మూడేళ్లుగా గొంతు, మెదడు, పెద్ద పేగు, రొమ్ము ఇలా శరీరంలోని వివిధ అవయవాలకు కేన్సర్ సోకుతుంది. ఈ వ్యాధి నిర్ధారణ అవ్వగానే కొందరు చనిపోవడం, మరి కొంతమంది చికిత్స కోసం ఇబ్బందులు పడడంతో అయిన వారిని కలచివేస్తోంది. ఇలా ఈ గ్రామంలో ఏ వీధికి వెళ్లినా, ఎవర్ని పలకరించినా కేన్సర్ భూతంపైనే చర్చ నడుస్తోంది. గత మూడేళ్లుగా కేన్సర్ ఇంతగా విజృంభించడానికి కారణమేమిటో అంతుచిక్కక ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకూ కేన్సర్‌తో మరడాన సీతమ్మ, డోనక మురళి, బగ్గాం కల్యాణి, దీసర కళావతి, ఎ.లక్ష్మి, జి.చిన్నమ్మలు, బి.గౌరునాయుడు, కె.మన్మధరావు, డి.ఆదినారాయణ, సూర్యనారాయణ, ఆర్.గంగమ్మ మృతి చెందారు. అలాగే మరో 20 మందికి పైగా కేన్సర్‌తో పోరాడుతూ చికిత్స పొందుతున్నారు. కొంతమంది కేన్సర్ వ్యాధి ఉందని చెబితే ఎక్కడ గ్రామంలో ఆ కుటుంబాన్ని చిన్న చూపు చూస్తారన్న భయంతో చెప్పేందుకు ఆ కుటుంబ సభ్యులు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా మన్యం జిల్లాలోనే అత్యధికంగా మిగతా 7లో

'షైనింగ్ స్టార్స్'లో ప్రభుత్వ బడులకు ప్రాధాన్యత కరువు

- ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

షైనింగ్ స్టార్స్ అవార్డుల ఎంపికలో ప్రభుత్వ సంస్థల ప్రాధాన్యతను తగ్గించి, ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ వ్యతిరేకించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్‌రావు, కె ప్రసన్న కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 4,168 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇచ్చిందన్నారు. వీరిలో 3 వేలకు పైగా ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల విద్యార్థులే ఉన్నారని తెలిపారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసి ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం ఊడిగం చేస్తోందని విమర్శించారు. ఈ చర్య ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తగ్గించేలా ఉందన్నారు. ప్రభుత్వమే ప్రభుత్వ పాఠశాలలను బలహీన పరచడం కంటే దారుణమైన చర్య ఇంకేమైనా ఉందా? అని ప్రశ్నించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలో లోపం జరిగిందన్నారు. షైనింగ్ స్టార్స్‌గా ప్రభుత్వ బడులను, పేద విద్యార్థులను ప్రోత్సహించేలా ఉండాలన్నారు.

మహిళలను కించపరిచిన సజ్జల

- డిజిపికి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు మంగళవారం డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు ఫిర్యాదు చేశారు. మహిళలను సంకరజాతి అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారని, కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన ఆయనపై చట్ట బద్ధంగా చర్యలు తీసుకోవాల న్నారు. సజ్జల ఉపయోగించిన వ్యాఖ్యలు అమరావతిలోని వేలాది మంది మనోభావాలను దెబ్బతీసిందని పేర్కొన్నారు.

జులై నుంచి సిఎజడ్ ప్రాజెక్టు అమలు

- పిసిబి ఛైర్మన్ కృష్ణయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో క్లీన్ ఎయిర్ జోన్ (సిఎజడ్) ప్రాజెక్టును జులై నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ పి కృష్ణయ్య తెలిపారు. విజయవాడలో ఎపి పిసిబి ఆధ్వర్యాన సిఎజడ్ ప్రాజెక్టుపై వర్కుషాప్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. విజయవాడలోని రమేష్ ఆస్పత్రి, సిద్ధార్థ కళాశాల జంక్షన్లు, విశాఖపట్నంలో కింగ్ జార్జ్ ఆస్పత్రి పరిసరాలను ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆరోగ్యకరమైన పట్టణాలను రూపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్ధా ఇండియా, టిఎఫ్ఎల్, టిఇఆర్ఐ సంస్థల సహకారంతో దీనిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. క్లీన్ ఎయిర్ జోన్‌లు విజయవంతంగా అమలైతే గాలిలో కాలుష్య మోతాదు తగ్గి ప్రజలకు నాణ్యమైన గాలి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ధా ఇండియా సిఇఒ ప్రితికా హింగోరాని, జివిఎంసి ప్రాజెక్టు మేనేజర్ కోటా స్వప్న, ఆయా నగరపాలక సంస్థలు, రవాణా, పోలీసుశాఖల అధికారులు ఈ వర్కుషాప్‌లో పాల్గొన్నారు.

స్త్రీలకు భద్రత లేదు

- వైసిపి మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కల్యాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్త్రీలకు భద్రత లేదని, ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని, వాటిని నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని వైసిపి మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కల్యాణి ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా మంగళవారం వైసిపి ఆధ్వర్యాన నిర్వహించిన ఆందోళనలు విజయవంతమయ్యాయని ఆమె తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళల రక్షణ విషయంలో పోలీసు యంత్రాంగం విఫలమైందని విమర్శించారు. గిరిజన విద్యార్థి తన్మయిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, నైతిక బాధ్యత వహిస్తూ సిఎం, హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి పాలనలో ఏడాదిలో 188 మంది మహిళలు, బాలికలు అత్యాచారానికి గురైతే 15 మందిని అత్యాచారం చేసి చంపేశారని అన్నారు. మహిళలపై దాడులకు సంబంధించి రోజుకు 70 నుండి 80 కేసులు నమోదవుతున్నాయని, అంటే గంటకు మూడు, నాలుగు కేసులు దాఖలవుతున్నాయని శాసనసభ లోనే ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. అనంతపురంలో తన్మయి అదృశ్యమైన వెంటనే వారి కుటుంబ సభ్యులు పోలీసులకు అనుమాని తుల వివరాలు తెలిపినా పట్టించుకోలేదని అన్నారు. వారి నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడులో 14 ఏళ్ల బాలికపై 14 మంది టిడిపి కార్యకర్తలు అత్యాచారం చేసి వీడియోలు తీశారని తెలిపారు.

ఏలూరు సాక్షి ఆఫీసులో సోఫాలకు నిప్పు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ: ఏలూరు నరసింహారావుపేటలో సాక్షి కార్యాలయం ఉన్న భవనంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లోని సోఫాలపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను ఆర్పివేశారు. పోలీసులు దీనిపై విచారణ కొనసాగిస్తున్నారు. సాక్షి కార్యాలయంపై దాడిలో భాగంగానే ఈ ఘటనకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు అంగీకారం

- కంపెనీల ప్రతినిధులతో రైతు సంఘాల చర్చలు

ప్రజాశక్తి-గుంటూరు

రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకును కొనుగోలు చేయటానికి కంపెనీలు అంగీకారం తెలిపాయని రైతు సంఘాల నాయకులు తెలిపారు. గుంటూరులో ఐటిసి జనరల్ మేనేజర్ వెంకట్రామిరెడ్డి, ఎలైన్స్ కేర్ అధినేత చేబ్రోలు రవీంద్ర, పోలిశెట్టి ఇండస్ట్రీ అధినేత పోలిశెట్టి శ్యామ్, వివిధ కంపెనీల ప్రతినిధులతో మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ బృందం సభ్యులు మంగళవారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ గతేడాది పొగాకు ధర ఉండటం, కంపెనీలు చెప్పటంతో రైతులు ఈ ఏడాది పొగాకు పంట ఎక్కువ వేశారన్నారు. కానీ పొగాకు కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయారని తెలిపారు. ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్య

వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చిస్తున్న రైతు సంఘాల నాయకులు

చేసుకున్నారన్నారు.

రైతుల ఆందోళనల నేపథ్యంలో నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 70 మిలియన్ కేజీలకుగానూ 25 మిలియన్ కేజీలు ఐటిసి, జిపిఐ కంపెనీలు, మరో 25 మిలియన్ కేజీలు ఇతర కంపెనీలు, మిగిలిన 25 మిలియన్ కేజీలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కంపెనీలకు ఇచ్చిన లక్ష్యం ప్రకారం కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు చేయకపోతే భవిష్యత్‌లో రైతులు ఎవ్వరూ పంట వేసే పరిస్థితి ఉండదని, ఇది వ్యాపారులకూ నష్టమని తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీలు స్పందిస్తూ రైతులకు అండగా ఉంటామని, టార్గెట్‌కు మించి కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఇతర కంపెనీలతోనూ ప్రత్యక్షంగా చర్చిస్తామని తెలిపారు.

ఫ్యాప్సీ అవార్డులను ప్రదానం చేస్తున్న రాష్ట్ర మంత్రి టిజి.భరత్, విశాఖ ఎంపి శ్రీభరత్

ఫ్యాప్సీ అవార్డులు ప్రదానం

- 11 కేటగిరిలో విజేతలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ సాగర తీరంలోని గ్రాండ్ బే హోటల్‌లో మంగళవారం జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎపిసిసిఐ-ఫ్యాప్సీ)-2025 ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో 11 కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేశారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో విశేష కృషి చేసిన పలువురిని ఈ అవార్డులు వరించాయి. ఫాప్సీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కంకటాల మల్లికార్జునరావు (మల్లిక్) సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖా మంత్రి టిజి.భరత్, విశాఖ ఎంపి శ్రీభరత్ ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు అందజేశారు. అగ్రి అండ్ ఆక్వా ఆధారిత పరిశ్రమల్లో తొలి అవార్డును నెక్కంటి సీ ఫుడ్స్ లిమిటెడ్ (విశాఖపట్నం)కు అందించారు. ఆనంద ఎంటర్‌ప్రైజెస్ (ఎక్స్‌పోర్ట్ పెర్ఫార్మెన్స్-ఎంఎస్ఇ), ఎఫ్ట్రానిక్స్ ఇస్టమ్స్ (ప్రొడక్ట్ ఇన్నోవేషన్) కంపెనీకి చెందిన అన్నంది సునీతకు అవుట్ స్టాండింగ్ ఉమెన్ ఎంటర్‌ప్రూనర్ అవార్డు లభించింది. దివీస్ లేబొరేటరీస్ (సిఎస్ఆర్)కు, ఐటిసి చీరాల (అగ్రి డివిజన్ ఎంప్లాయీస్ వెల్ఫేర్)కు, సిసిఎల్ ప్రొడక్ట్స్‌కు (ఆల్ రౌండ్ పెర్ఫార్మెన్స్)కు, దాల్మియా సిమెంట్ (గ్రీన్ ఎనర్జీ)కి, అరవింద్ ఇండస్ట్రీస్ (రూరల్ ఎంటర్‌ప్రూనర్‌షిప్), శారదా మెటల్స్ (ఎక్స్‌పోర్ట్ లార్జ్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్)కు అవార్డులు దక్కాయి.

ఉత్తరాంధ్రకు రూ. 1.50లక్షల కోట్ల పెట్టుబడులు : టిజి.భరత్

ఫ్యాప్సీ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర మంత్రి టిజి.భరత్ మాట్లాడుతూ.. రూ.9.20 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయని, ఈ ఏడాది ఉత్తరాంధ్రలో రూ.1.5 లక్షల పెట్టుబడులను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టనున్నట్టు తెలిపారు. విశిష్ట అతిథిగా విశాఖ ఎంపి శ్రీభరత్ హాజరై మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి, చదువులకు (అకాడమీ) చాలా గ్యాప్ ఉందన్నారు. ప్రభుత్వం అనేక సవాళ్ళను అధిగమించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. విశాఖ మెట్రో రైల్ నిర్మాణానికి రూ.15 వేల కోట్లు అవసరం అవుతాయన్నారు. విశాఖలో కనెక్టివిటీ రోడ్లకోసం రూ.500 కోట్లకుపైగా నిధులు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు.

ద్రోణి ప్రభావంతో 2 రోజులు భారీ వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న 2 రోజులపాటు రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు హోర్డింగ్‌లు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు వంటి వాటి దగ్గర నిలబడవద్దని సూచించారు. ప్రకాశం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉదని తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో బుధవారం 40 నుంచి 41 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థి తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- ఆలూరు: అప్పుల బాధతో కర్నూలు జిల్లా ఆలూరు మండలంలో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుమారుడు తెలిపిన వివరాల మేరకు.. హులేబీడు గ్రామానికి చెందిన రైతు బోయ చిన్న బాబయ్య (65) తన సొంత పొలంలో మిరప, ఉల్లి పంటలు సాగు చేశారు. గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలయ్యారు. ఇటీవల కుమారుడు, కుమార్తెల పెళ్లిల కోసం చేసిన అప్పులకు వడ్డీ భారం అధికమైంది. అప్పులు తీరే మార్గం లేక పొలంలోనే పురుగుమందు తాగారు. గమనించిన కుటుంబసభ్యులు ఆలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మరణించారు. ఆయనకు భార్య అంబమ్మ, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమారునికి తప్ప అందరికీ వివాహాలు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేట్ల కోసమే వక్ఫ్ చట్ట సవరణ

- మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

కార్పొరేట్లకు అప్పనంగా వక్ఫ్ భూములను అప్పగించడానికే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో మార్పులు చేసిందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. 'వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ' అనే అంశంపై అవాజ్ ఆధ్వర్యంలో పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని కేరళ, తమిళనాడు రాష్ట్రాలు అమలు చేయబోమని చెప్పాయని, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎందుకు అత్యుత్సాహం చూపిస్తోందని ప్రశ్నించారు. ముస్లిమేతరులు వక్ఫ్ బోర్డుకు దానం చేసే అవకాశం తొలగించడం, వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు స్థానం కల్పించడం, వక్ఫ్ ఆస్తుల వివాదాల పరిష్కారం కలెక్టర్ల ఆధ్వరంలోకి తీసుకురావడం వంటి మార్పులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. గుంటూరు జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం కొత్త మల్లాయపాలెంలో 233 ఎకరాలు, చిన్న కాకాని వద్ద 78 ఎకరాలు వక్ఫ్ ఆస్తులను కేటాయించాలని చేస్తోన్న ప్రయత్నాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని

సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

డిమాండ్ చేశారు. ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి కలీం మాట్లాడుతూ వక్ఫ్ భూములు సాగు చేస్తున్న వారు అత్యధిక మంది హిందూ రైతులేనని, వారి పొట్ట కొట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల పరిరక్షణతోపాటు, వాటిని పేద ముస్లిముల సంక్షేమానికి కేటాయించాలని ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. అవాజ్ జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ సుబాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు ఖాజావలి, ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బషీర్ అహ్మద్, డిఎంఎస్ జాతీయ నాయకులు కె వినయ్ కుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ రెడ్డి, హెల్ప్ లైన్ ఆర్గనైజేషన్ నాయకులు ఎండి జబ్బార్, సిఐటియు నాయకులు కె నళినీకాంత్ పాల్గొన్నారు.

ప్రతి కంపెనీ వార్షిక నివేదికలను అసెంబ్లీలో పొందుపరచాలి

- తిరుపతి కార్పొరేషన్ పరిధి పెంపు అనివార్యం
- పియుసి చైర్మన్ కూన రవికుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) : పబ్లిక్ సెక్టార్ అండర్ టెకింగ్స్ కమిటీ (పియుసి) పరిధిలో ఉన్న కంపెనీలకు సంబంధించి వార్షిక నివేదికలను అసెంబ్లీ స్పీకర్ ముందు ఉంచాలని పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. తిరుపతి పద్మావతి అతిథి గృహంలో మొదటిసారిగా పియుసి కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. మొదటగా ఎపిఎస్‌పిడిసిఎల్, టిటిడి, తిరుపతి స్మార్ట్ సిటీ, పర్యాటక శాఖలపై రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. విలేకరుల సమావేశంలో కూన రవికుమార్ మాట్లాడుతూ.... పబ్లిక్ సెక్టార్ అండర్ టెకింగ్స్ కమిటీ అనేది స్టాట్యూటరీ కమిటీ అని, దీని పరిధిలో 186 కంపెనీలు ఉన్నాయని, అందులో మూడు యాక్ట్ బేస్డ్ కంపెనీలు, మరికొన్ని సొసైటీ యాక్టుల ద్వారా ఏర్పడిన కార్పొరేట్ కంపెనీలు, మరికొన్ని కంపెన్సీ యాక్ట్ ప్రకారం ఏర్పడిన కార్పొరేషన్లు ఉన్నాయన్నారు. అటానమస్ బాడీగా ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు పియుసి పరిధిలోకి వస్తాయన్నారు. తిరుపతి స్మార్ట్ సిటీకి కేటాయించిన గడువు ఈ ఏడాది మార్చి 31న ముగిసిపోయిందని, ఇంకను స్మార్ట్ సిటీ పనుల్లో పురోగతి చెందాల్సి ఉందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిని పెంచాల్సి ఉందని, లేకుంటే రెవెన్యూ లోటు నమోదు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విలేకరుల సమావేశంలో పబ్లిక్ సెక్టార్ అండర్ టెకింగ్ కమిటీ సభ్యులు ఆనందరావు, ఈశ్వరరావు, గిడ్డి సత్యనారాయణ, వర్ల కుమార్ రాజా, వివికే ప్రసాద్, ఆర్ విఎస్ కేకే రంగారావు, శ్రావణ్ కుమార్, శిరీష పాల్గొన్నారు.

తోతాపురి టన్నుకు రూ.20వేలివ్వాలి

- జాతీయ రహదారిపై మామిడి రైతుల ధర్నా

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని, తోతాపురి రకం టన్నుకు రూ.20వేలి వ్వాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా పాకాల మండలం దామలచెరువు హైవే రోడ్డులో రైతులు ధర్నాకు దిగారు. 'మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి' అని నినాదాలు చేశారు. కలెక్టర్లు రూ.12వేలు కనీస మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయిం చినా గుజ్జు పరిశ్రమల యజమానులు ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. టన్నుకు రూ.20వేలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల నిరసనతో జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని పాకాల సిఐ నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. గిట్టుబాటు ధర కల్పించకుంటే ప్రతిరోజూ నిరసన కార్యక్రమాలు అంచెలంచెలుగా నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు.

నిరసన తెలుపుతున్న విశాఖ డెయిరీ కార్మికులు

హామీల అమలుకు విశాఖ డెయిరీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి -గాజువాక (విశాఖపట్నం)

గత ఏడాది డిసెంబర్ నెలలో యాజమాన్యం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ విశాఖ డెయిరీ కార్మికులు విధులు బహిష్కరించి అక్కిరెడ్డిపాలెంలో మంగళవారం నిరసన తెలిపారు. ఎ, బి షిఫ్ట్‌లు కలిపి మొత్తం 500 మంది కార్మికులు విధులకు హాజరుకాకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన చేపట్టారు. కార్మికుల ఆందోళనకు గాజువాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్పందించి యాజమాన్యం దగ్గరకు రెండుసార్లు చర్చలకు పిలిచారు. యాజమాన్యం నుంచి సరైన సమాధానం రాకపోవడంతో కార్మికులు నిరసనను కొనసాగించారు. గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇతర అంశాలను అమలు చేయాలని కోరారు. యాజమాన్యం వీటి అమలుకు అంగీకరించకపోగా 224 మందిని వేరే ప్రాంతాలకు బదిలీ చేశారు. ఇప్పటికే పిల్లలకు స్కూల్ ఫీజులు గాజువాకలో చెల్లించామని, ఇప్పుడు ఉన్నపళంగా బదిలీ చేస్తే అక్కడకు వెళ్లి కొత్తగా స్కూళ్లలో చేర్పించి మళ్లీ ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. దీనిపై యాజమాన్యం నుండి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో నిరసన చేపట్టారు. విశాఖ డెయిరీ గేటు ఎదుట ఆందోళన చేయాల్సినప్పటికీ ముందుగా డెయిరీ యాజమాన్యం 500 మీటర్ల వరకు ఎలాంటి నిరసన చేయకూడదని కోర్టు ఆర్డర్ తీసుకురావడంతో అక్కిరెడ్డిపాలెంలో నిరసన చేపట్టారు.

యూనియన్ నిర్వీర్యానికి కుట్ర : సిహెచ్.నర్సింగరావు

విశాఖ డెయిరీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు)ను నిర్వీర్యం చేయడానికి డెయిరీ యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు విమర్శించారు. విశాఖ డెయిరీ కార్మికుల నిరసనకు మంగళవారం రాత్రి ఆయన మద్దతు తెలుపుతూ మాట్లాడారు. యూనియన్‌ను విచ్ఛిన్నం చేయడానికి విశాఖ డెయిరీ యాజమాన్యం పాలసీ లేకుండా బదిలీలు చేస్తోందన్నారు. సీనియార్టీ ప్రాతిపదికన బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రాంబాబు, ఎన్.రాజేంద్రప్రసాద్, లోకేష్, విశాఖ డెయిరీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రమణ పాల్గొన్నారు.

చేపల వేటలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేపల వేటలో శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా అందజేయాలని మత్స్యశాఖ అధికారి బి నరసయ్య తెలిపారు. ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, బాదంపూడిలోని దేశీయ జల మత్స్య సంవర్ధక శిక్షణ కేంద్రం ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ పొందుటకు రాష్ట్రంలోని కొస్తా జిల్లాల్లోని మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘాల సభ్యులు చేపల పెంపకంలో ఆసక్తి కలిగిన ఇతరులు, ఎస్‌సి, ఎస్‌టిలు అర్హులని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉపకార వేతనం ఇవ్వబడదన్నారు. చేపల వేట శిక్షణకు 20 సీట్లు మాత్రమే ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు బాదంపూడిలోని మత్స్యశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు అదేరోజు సాయంత్రం 4 గంటలకు కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం ఈ ఏడాది జులై ఒకటి నుంచి సెప్టెంబరు 30 వరకూ ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో మత్స్య క్షేత్రములు, రిజర్వాయర్లలో చేపల పెంపకం గురించి బోధించనున్నట్లు తెలిపారు. 5వ తరగతి ఆపై చదువుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. అభ్యర్థులు 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు 9573337484, 7286993033, 9492337469 ఫోన్ నెంబర్లకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

రోడ్డున పడ్డాం

- వైఎస్ జగన్‌కు ఎమ్‌డియు ఆపరేటర్ల వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందని, ఎమ్‌డియు ఆపరేటర్ల వ్యవస్థ లేకుండా చేసి జీవనోపాధి లేకుండా చేసిందని మాజీ సిఎం వైఎస్ జగన్‌కు పలువురు ఎమ్‌డియు ఆపరేటర్లు వివరించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఎమ్‌డియు ఆపరేటర్లు జగన్‌ను కలిశారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల 9,260 కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. పదివేల మంది హెల్పర్లు కూడా ఉపాధి కోల్పోయారని వివరించారు. దీనికి స్పందించిన జగన్.. ఎమ్‌డియు ఆపరేట్లకు వైసిపి అండగా ఉంటుందని తెలిపారు. ఆపరేటర్ల యూనియన్ కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్యామ్ మాట్లాడుతూ.. బియ్యం పంపిణీలో తీవ్ర ఇబ్బందులు ఎదురై లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారని తెలిపారు.

పంటకు గిట్టుబాటు లేదు
- జగన్‌కు తెలిపిన కోకో, పామాయిల్ రైతులు

పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని వైఎస్ జగన్‌కు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కోకో, పామాయిల్ రైతులు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌ను కలిసిన వారిలో రైతులు అన్నవరపు గణేష్, తాతా రవి తదితరులు ఉన్నారు. గత సీజన్లో పామాయిల్ రూ.24 వేలు ఉండేదని, ఇప్పుడు రూ.18,600కు చేరిందని పేర్కొన్నారు. ప్రభుత్వం టన్నుకు రూ.20 వేలు అన్నా ఇప్పించేలా చూడాలని కోరారు. కోకో కిలో రూ.1000కు కొన్నారని, ఈ సీజన్ ప్రారంభంలో రూ.750కు కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రూ.400 మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వివరించారు.

డంపింగ్ యార్డు రహితంగా ఎపి

- మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ పర్యటనలో నారాయణ
- యుపి సిఎంను కలిసిన మంత్రి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డంపింగ్ యార్డులు లేని రాష్ట్రంగా ఎపిని రూపొందిస్తామని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. దీనిలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణపై మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించేందుకు మంత్రి నారాయణ ఆధ్వర్యాన బృందం మంగళవారం ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. మహారాష్ట్రలోని పింప్రి చించ్‌వాడలోని ఘన వ్యర్థాల నుండి ఎనర్జీని తయారు చేసే ప్లాంటును పరిశీలించింది. పింప్రిలో ఘన వ్యర్థాల నిర్వహణపై అధికారులను బృందం సభ్యులు అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటులో ప్రతిరోజూ 14 మెగావాట్ల విద్యుత్‌తోపాటు బయోగ్యాస్‌నూ ఉత్పత్తి చేస్తున్న అంశంపై సమగ్ర పరిశీలన చేశారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో మంత్రితోపాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ కూడా ఉన్నారు. ఆయనతోపాటు మున్సిపల్‌శాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, గ్రీనింగ్ కార్పొరేషన్ ఎమ్‌డి శ్రీనివాసులు కూడా ఉన్నారు. అక్కడ ఘన వ్యర్థాలను విభజిస్తున్న తీరును స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. శివ్ ప్రాంతంలో ఉన్న ప్లాంటును పరిశీలించారు. అనంతరం లక్నోలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జ్ఞానేశ్వర్ మిశ్రా పార్కును మంత్రి నారాయణ బృందం సందర్శించింది.

యుపి సిఎంను కలిసిన మంత్రి

అనంతరం మంత్రి నారాయణ యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ దాసును మర్యాద పూర్వకంగా కలిశారు.

మూర్ఖుడిలా మాట్లాడుతున్న సజ్జల : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-రాయచోటి, పుట్టపర్తి

విలేకరులతో మాట్లాడుతున్న షర్మిల

అమరావతి మహిళలలను కించపరుస్తూ వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మూర్ఖుడిలా మాట్లాడారని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడడం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని, వైసిపి పదే పదే తప్పులు చేస్తోందని ఆరోపించారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడంలేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

బిజెపికి కొమ్ముకాస్తున్న టిడిపి కూటమి

మతోన్మాద విధానాలతో పాలన సాగిస్తున్న బిజెపికి రాష్ట్రంలో టిడిపి కూటమి, ప్రతిపక్ష పార్టీలు కొమ్ముకాస్తున్నాయని షర్మిల విమర్శించారు. పుట్టపర్తిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబుకు తాను మద్దతు ఇస్తున్నానని వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు అమలు చేసి ముందుకెళ్తామని తెలిపారు.

మెగా డిఎస్‌సి పరీక్షకు 94.03 శాతం హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మెగా డిఎస్‌సి పరీక్షల్లో భాగంగా నాలుగో రోజైన మంగళవారం 94.03 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ జీవ శాస్త్రం పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 30,668 మంది దరఖాస్తు చేసుకోగా, 28,838 మంది హాజరయ్యారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 101 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్ర పరీక్షకు 18,293 మంది అభ్యర్థులకు 17,451 మంది (95.40 శాతం) హాజరుకాగా, మధ్యాహ్నం 68 కేంద్రాల్లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం నాన్ లాంగ్వేజ్‌తోపాటు కన్నడ, ఒడియా, తమిళం, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షకు 12,375 మంది అభ్యర్థులకు 11,387 (92 శాతం) మంది హాజరయ్యారని వెల్లడించారు. ఉదయం తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 96.45 శాతం హాజరు నమోదుకాగా, మధ్యాహ్నం అనంతపురం జిల్లాలో 97.96 శాతం హాజరు నమోదైందని కృష్ణారెడ్డి తెలిపారు.

చంద్రబాబుతో కిషన్‌రెడ్డి భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ఉండవల్లిలోని సిఎం నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు, తెలంగాణ అభ్యంతరాలు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తదితర అంశాలపై కొద్దిసేపు చర్చ జరిగినట్లు సమాచారం. అంతకముందు విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాలులో ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పుస్తకావిష్కరణను కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాలకు సమానమైన న్యాయం జరగడంతోపాటుగా అంతర్జాతీయంగానూ దేశం ఖ్యాతి పెరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 81 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు.

'కాకాణి'కి 14 రోజుల రిమాండ్

- నెల్లూరు జైలుకు తరలింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి గుంటూరు సిఐడి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 2022లో నెల్లూరు జిల్లాలో ఆయనపై టిడిపి కార్యకర్త మేకల సురేంద్ర ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదును అప్పట్లో నెల్లూరు జిల్లా పోలీసులు పట్టించుకోలేదు. తాజాగా టిడిపి నాయకులు జనవరి 20న రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేశారు. దీంతో పిటి వారెంటుపై ఆయనను అరెస్టు చేసి గుంటూరు సిఐడి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో నెల్లూరు జైలుకు కాకాణిని తరలించారు.

మూడో కాంటూరుకు కుదించాలి

- కొల్లేరుపై రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

ప్రజాశక్తి - ఏలూరుఅర్బన్: కొల్లేరు ప్రాంతాన్ని మూడో కాంటూరుకు కుదించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కొల్లేరు కాంటూరు, ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని మూడో కాంటూరుకు కుదించడం ద్వారా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 15 మండలాలు, 150 గ్రామాల్లోని మూడు లక్షల ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరారు. ఏలూరులోని ఉద్దరాజు రామం భవనంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన కొల్లేరు ప్రజల సమస్యలపై మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రిటైర్డ్ ఐఆర్ఎస్, కొల్లేరు గ్రామాల అభివృద్ధి సంఘం అధ్యక్షులు చాగంటి సంజయ్, నేత పల్లెం ప్రసాద్, కొల్లేరు ప్రాంత మహిళా నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, కొల్లేరు రైతుసంఘం నాయకులు నంబూరి శివాజీరాజు, నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు), ప్రముఖ సామాజికవేత్త ఆర్.మణిసింగ్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సాలి రాజశేఖర్, మాజీ ఎంపిపి మోరు సుబ్బారావు, కొల్లేరు ప్రాంత నాయకులు కొండలరావు, దళిత బహుజన నాయకులు నేతలు రమేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ తదితరులు మాట్లాడారు. ఆపరేషన్ కొల్లేరు పేరుతో 2006లో కొల్లేరు సొసైటీలను, జిరాయితీ భూములను ధ్వంసం చేశారని, లక్షలాది మంది కొల్లేరు ప్రాంత ప్రజల జీవితాలు ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ వారికి నష్టపరిహారం, పునరావాసం అందలేదన్నారు. ఇప్పుడు పర్యావరణ సున్నిత ప్రాంతం పేరుతో మళ్లీ కొల్లేరు ప్రజల మెడపై కత్తిని పెట్టడం దారుణమన్నారు. కొల్లేరు సమస్యకు పరిష్కారం శ్రీరామ కృష్ణయ్య కమిటీ, మిత్ర కమిషన్ చెప్పాయని తెలిపారు. నీటిని సాఫీగా ఉప్పుటేరు ద్వారా వెళ్లేలా చేయాలని కమిటీలు సిఫార్సు చేస్తే ఆ చర్యలు చేపట్టకుండా, కొల్లేరులో పరిశ్రమల ద్వారా కలుస్తున్న కాలుష్యాన్ని అరికట్టకుండా కొల్లేరు ప్రజలపై యుద్ధం చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొల్లేరును మూడవ కాంటూరుకు కుదించి కొల్లేరు ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని కోరారు.

చేయి వేయాలంటే భయపడాలి

- సిఎం చంద్రబాబునాయుడు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అకతాయిలు ఆడబిడ్డలపై చేయి వేయాలం టే భయపడే పరిస్థితులు తీసుకురావాలని పోలీస్‌శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు ఆదేశించారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉమ్మడి అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్ళపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై మంగళవారం డిజిపి హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు , హింస, లైంగిక దాడులను అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేసే విషయంలో పోలీసులు 100శాతం స్వేచ్ఛనిస్తున్నామని, మార్పు వెంటనే కనిపించాలన్నారు. ఆయా కేసులలో నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చూడాలని, వెంటనే విచారణ పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలుతో పాటు ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి,డ్రగ్స్, చట్టమంటే భయం లేక పోవడంతో నేరగాళ్లు అదుపులోలేకుండా పోయారని చెప్పారు. దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదన్నారు. ఈ సమీక్షలో సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్‌చంద్ర లడ్డా , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు

- పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఖరీఫ్ సాగుకు సంబంధించి నాణ్యమైన వేరుశగను సబ్సిడీ ద్వారా రైతులకు ప్రభుత్వం పంపిణీ చేస్తోందని రాష్ట్ర బిసి, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామంలో సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో కలిసి రైతులకు విత్తన కాయలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలను సబ్సిడీగా ఇస్తున్నట్లు చెప్పారు. సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. రైతులకు అధికారులు అందుబా టులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావుతో పాటు టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

కెన్యాలో రోడ్డు ప్రమాదం

- ఐదుగురు భారతీయులు మృతి

కెన్యా : ఖతార్‌లో నివసిస్తున్న ఐదుగురు భారతీయులు కెన్యాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు దోహాలోని భారత రాయబార కార్యాలయం మంగళవారం తెలిపింది. అధికార వర్గాల సమాచారం, గల్ఫ్ టైమ్స్ కథనం ప్రకారం... విహార యాత్రకు వెళ్లిన 28 మంది భారతీయుల బృందం కెన్యాను సందర్శించడానికి ఖతార్ నుండి వెళ్లారు. వారు ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి న్యందారువాలోని ఈశాన్య కౌంటీ లోయలో పడిపోయింది. దక్షిణ భారతదేశానికి చెందిన ఐదుగురు పర్యాటకులు ఈ ప్రమాదంలో మరణించారు. గాయపడిన 27 మంది కెన్యాలోని వివిధ హాస్పటల్స్‌లో చికిత్స పొందుతున్నారు. నైరోబీలోని భారత హై కమిషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. దోహాలోని ఇండియన్ కల్చరల్ సెంటర్ (ఐసిసి), ఇండియన్ కమ్యూనిటీ బెనివలెంట్ ఫోరమ్ (ఐసిబిఎఫ్), ఇతర కమ్యూనిటీ గ్రూపులతో సంప్రదింపులు జరిపినట్లు ఖతార్‌లోని భారత మిషన్ తెలిపింది.

షెడ్యూల్ ప్రకారమే పోలవరం పనులు

ప్రాజెక్టు డయాఫ్రంవాల్ నిర్మాణ ప్రాంతంలో మంత్రి నిమ్మల

- రాష్ట్ర భారీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టు పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే నిర్విరామంగా సాగుతున్నాయని, డయాఫ్రం వాల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర భారీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వేగం చూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఎపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులతో కలిసి మంగళవారం ఆయన పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రంవాల్, బట్రస్ డ్యామ్ పనులను పరిశీలించారు. సంబంధిత వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎగువ కాఫర్ డ్యామ్ సీపేజీ నివారణకు చేస్తున్న బట్రస్ డ్యాం పనులు ఈ వర్షాల సీజనులో పూర్తవుతాయన్నారు. ఇప్పటికే పోలవరం హెడ్‌వర్క్స్ పనులు 80 శాతం పూర్తయ్యాయని, 2027 సంవత్సరానికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా పనులు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే డయాఫ్రంవాల్ పనులు 360 మీటర్ల నిర్మాణం పూర్తి చేశారని, గ్యాప్-1లో పనులు ఇసిఆర్ఎఫ్ డ్యామ్ పనులు 2026 మార్చి నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గ్యాప్-2లో వైబ్రో కాంపాక్షన్ పనులు 80 శాతం పూర్తయ్యాయన్నారు. ఈ ఏడాది నవంబరులో ఇసిఆర్ఎఫ్ డ్యామ్ పనులు ప్రారంభిస్తామన్నారు. వర్షాకాలంలో కూడా పనులు జరిగేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని, ప్రతి 15 రోజులకొకసారి ప్రాజెక్టుని వర్చువల్‌గా పరిశీలిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే పేరుగాంచిన జర్మనీకి సంబంధించిన బావర్తో మెగా కంపెనీ ఈ పనులు చేయిస్తుంటే కొందరు బురదజల్లే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తిలేదన్నారు. 2026 మార్చికల్లా ఇసిఆర్ఎఫ్ డ్యాం పూర్తి చేసేలా చూస్తున్నామన్నారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ చీఫ్ ఎం వెంకటేశ్వరావు, సిఇ నరసింహమూర్తి, ఎస్ఇ రామచంద్రారెడ్డి, మెగా ప్రతినిధులు అంగర సతీష్, గంగాధర్, మురళీ జలవనరులశాఖ అధికారులు పాల్గొన్నారు.

పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి

- తహశీల్దార్ కార్యాలయం వద్ద శ్రామిక మహిళల ధర్నా

సర్పవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న శ్రామిక మహిళలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో శ్రామిక మహిళలు మంగళవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏ రంగంలో ఉన్నా కార్మికునికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, భద్రత లేని రోజుల్లో శ్రామిక మహిళలతో పనిచేయించడం ఆపాలని నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కన్వీనర్ టి.రాజా మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు సంపదను పెట్టుబడిదారులు సృష్టిస్తున్నప్పుడు కార్మికుల పని గంటలు పెంచాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని? ప్రశ్నించారు. ఎనిమిది గంటల పని విధానాన్నే అమలు చేయాలని కోరారు. పగటి వేళల్లోనే శ్రామిక మహిళలకు భద్రత ఉండట్లేదని, ఆలాంటిది వారితో రాత్రి వేళల్లో పనులు ఎలా చేయిస్తారన్నారు. నిర్బంధంగా పని చేయించడం వల్ల కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తుందన్నారు. బడా కార్పొరేట్ సంస్థల కోసమే మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని తెలిపారు. మోడీ విధానాలను రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించి నేటికి 14 ఏళ్లు అవుతుందన్నారు.

ఇంటి పన్నులు, కరెంటు ఛార్జీలు, పెట్రోల్ ధరలు, నిత్యావసర ధరలు రోజురోజుకూ పెంచుతున్నారన్నారు. ఈ సమయంలో కార్మికుల వేతనాలు పెంచకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటల విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు, శ్రామిక మహిళలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి

కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

విద్యారంగ దృక్పథాలు : ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ప్రతిభాపాటవాలు అధికంగా ఉన్న ఉపాధ్యాయుడు దీనిని కలిగి ఉంటాడు ?
(ఎ) పర్యవేక్షణ (బి) తనిఖీ లక్షణాలు
(సి) సాధికారత (డి) ఏదీకాదు

2.బోధనా సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి అవసరమైన జ్ఞానాన్ని, అవగాహనను, నైపుణ్యాలను పొందడం ద్వారా ఉపాధ్యాయుడు దేనిని సాధిస్తాడు?
(ఎ) ఉద్యోగం (బి) మూర్తీమత్వం
(సి) అభిరుచి (డి) సాధికారత

3. ఉపాధ్యాయ సాధికారత అనేది ?
(ఎ) విశ్వసనీయమైనది కాదు
(బి) సప్రమానత లేనటువంటిది
(సి) సార్వజనీయమైనది (డి) జాతీయమైనది

4.ఉపాధ్యాయులకు దేనిని అందించడం ద్వారా సాధికారత లభిస్తుంది?
(ఎ) వృత్తిపూర్వక శిక్షణా కార్యక్రమం
(బి) ఆధునిక మూల్యాంకన పద్ధతుల్లో శిక్షణ
(సి) ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో శిక్షణ
(4) పైవన్నీ

5.ఈ క్రింది వానిలో ఉపాధ్యాయ సాధికారిత సాధనకు చొరవ చూపునది?
(ఎ) OBB (బి) APPEP (సి) SSA (డి) అన్నీ

6.మధ్యాహ్న భోజన పథకం వలన పాఠశాలల్లో నమోదుల నిలుపుదల, నాణ్యత కలిగిన విద్యనందించడంలో ఉపాధ్యాయులకు ఏమి లభించింది?
(ఎ) అధికారం (బి) సాధికారత
(సి) ఇంక్రిమెంట్ (డి) ప్రమోషన్

7. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి నిర్వహించబడే ఉపాధ్యాయ శిక్షణను ఏమంటారు ?
(ఎ) వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణ
(బి) ఉపాధ్యాయ శిక్షణ (సి) బోధనా పద్ధతుల శిక్షణ
(4) ఏదీకాదు

8. సార్వత్రిక ప్రాథమిక విద్యను 2010 కల్లా సాధించాలన్న దృఢ సంకల్పంతో భారత ప్రభుత్వం 2000 నవంబరులో దేశమంతటా ప్రారంభించిన పథకం పేరు?
(ఎ) OBB (బి) DPEP (సి) SSA (డి) RMSA

9.వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను అందించే సంస్థ ?
(ఎ) NCERT (బి) EFLU (సి) IET (డి) పై వన్నీ

10. NCTE ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
(ఎ) బెంగళూరు (బి) మైసూరు
(సి) హైదరాబాద్ (డి) న్యూఢిల్లీ



11. దేశమంతటా ఒకే విధమైన ప్రమాణాలతో ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాల్ని - నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ పేరు?
(ఎ) ERT (బి)CERT (సి) SCERT (డి) RIE

12.ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా కళాశాలలను పర్యవేక్షించే NCTE ప్రాంతీయ కార్యాలయం ఏ రాష్ట్రంలో ఉంది?
(ఎ) కర్ణాటక (బి) తమిళనాడు (సి) కేరళ (డి) పుదుచ్చేరి

13. ఏ సంవత్సరంలో NCTE కి సంబంధించి పార్లమెంటులో చట్టం చేయబడింది?
(ఎ) 1963 (బి) 1973 (సి) 1983 (డి) 1993

14.పాఠశాల విద్యకు సంబంధించి జాతీయ పాఠ్యప్రణాళికను రూపొందించు సంస్థ ?
(ఎ) NCTE (బి) NCERT
(సి) EFLU (డి) SCERT

15. మనరాష్ట్రంలో పాఠశాల విద్యకు సంబంధించి పాఠ్యప్రణాళికను రూపొందించు సంస్థ?
(ఎ) SSA (బి) SCERT (సి) DIET (డి) IASE

16.దేశంలో ప్రప్రథంగా దృశ్యశ్రవణ విద్యా పథకాన్ని అమలు చేసిన సంస్థ ?
(ఎ) NCERT, ఢిల్లీ (బి) SCERT, హైదరాబాద్
(సి) GNOU, ఢిల్లీ (డి) RIE, మైసూర్

17. సర్వ శిక్ష అభియాన్ ద్వారా పాఠశాలలకు స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్‌ను ప్రతి సంవత్సరం ఎంత ఇస్తారు?
(ఎ) 2000 (బి) 3000 (సి) 4000 (డి) 5000

18. ఈ క్రింది వానిలో ఏది మండల వనరుల కేంద్రానికి సంబంధించినది కాదు?
(ఎ) ఉపాధ్యాయుడిని బలోపేతం చేయడం
(బి) గ్రంథాలయం (సి) పుస్తక ప్రచురణ
(డి) సెమినార్లు, వర్క్‌షాపులు నిర్వహించడం

19.పాఠశాలలో చేర్చుకున్న విద్యార్థుల వివరాలన్నీ ఉండే రిజిస్టర్‌ను ఏమంటారు?
(ఎ) కుమ్యులేటివ్ రికార్డ్ (బి) అడ్మిషన్ రిజిస్టర్
(సి) విద్యార్థుల ప్రగతి రిజిస్టర్
(డి) అటెండెన్స్ రిజిష్టర్

20. పాఠశాలలో జరిపే ఆర్థిక లావాదేవీల వివరాలను తెలిపే పుస్తకం ?
(ఎ) జీతాల రిజిస్టర్ (బి) నగదు పుస్తకం
(సి) స్టాక్ రిజిస్టర్ (డి) లాగ్

21. పర్యావరణ పరిచయం, అవగాహన, విషయ పరిజ్ఞానం అందించటం ఏ పాఠశాల స్థాయిలోని లక్ష్యంగా చెప్పొచ్చు?
(ఎ) కళాశాల స్థాయి (బి) ఉన్నత మాధ్యమిక స్థాయి
(సి) మాధ్యమిక స్థాయి (డి) ప్రాథమిక స్థాయి

22.పర్యావరణ అభివృద్ధి, పరిరక్షణలో ఉపాధ్యాయుని పాత్ర ?
(ఎ) విషయ సామర్థ్యం
(బి) మూల్యాంకణ సామర్థ్యం
(సి) సందర్భోచిత సామర్థ్యం (డి) అన్నీ

23.బాలికల విద్యాభివృద్ధికోసం ప్రత్యేకంగా స్థాపించబడిన పాఠశాలలు ?
(ఎ) KGBV (బి)NPEGEL
(సి) APSWRS (డి) ఏదీకాదు

24. ఓజోన్‌పొర ఏ కాలుష్యం వల్ల కలుగుతుంది?
(ఎ) భూకాలుష్యం (బి) జలకాలుష్యం
(సి) వాయుకాలుష్యం (డి) అణుకాలుష్యం

25. రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ "సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన షెడ్యూల్ కులాలు, తెగల విద్యా బాధ్యత ప్రభుత్వానిదే" అని చెప్పినది ?
(ఎ) 21-ఎ (బి) 29 (సి) 351 (డి) 46

26.2001 జనగణన ప్రకారం భారతదేశ అక్షరాస్యత?
(ఎ) 65.46 శాతం (బి) 75.26 శాతం
(సి) 74.04 శాతం (డి) 64.83 శాతం

27.భారతదేశంలో 1887లో మొట్టమొదటగా ప్రత్యేక పాఠశాల ప్రారంభించబడిన ప్రదేశం ?
(ఎ) ముంబయి (బి) అమృత్‌సర్
(సి) కోల్‌కొతా (డి) అలహాబాద్

28.సాక్షర భారత్ మిషన్ ముఖ్య ఉద్దేశ్యం ?
(ఎ) మహిళల అక్షరాస్యతను ప్రోత్సహించడం
(బి) నూతన అక్షరాస్యులకు విద్యా కార్యక్రమాలను అందించడం (సి) వయోజన విద్యను పెంపొందించడం
(4) పైవన్నీ

29.జనాభా విద్య కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ప్రారంభించి, జనాభా విద్యను ప్రచారం చేసే బాధ్యతను భారత ప్రభుత్వం ఈ క్రింది వారిలో ఎవరికి అప్పజెప్పింది ?
(ఎ) NCERT(బి) NCTE
(సి) SCERT (డి) AICTE

30."ఒత్తిడి, ప్రయాస, కలత, జగడాలతో కూడుకున్న దశ" కౌమారదశ అని అన్నదెవరు?
(ఎ) ఆడం స్మిత్ (బి) ఫ్రాయిడ్
(సి) స్టాన్లీ హాల్ (డి) ఎరిక్సన్

31.ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాల ఆరోగ్య కార్యక్రమం ప్రారంభించిన తేదీ?
(ఎ) 10-11-2010 (బి) 14-11-2010
(సి) 18-11-2010 (డి) ఏదీకాదు

32.ప్రపంచ ఆరోగ్యసంస్థ జీవన నైపుణ్యాలను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
(ఎ) 5 (బి)7 (సి)10 (డి)12

33. వికలాంగుల చట్టం ఏ సంవత్సరంలో చేయబడింది?
(ఎ) 1990 (బి)1995 (సి) 2000 (డి) 2005

34.వికలాంగుల చట్టం ప్రకారం ఎంతశాతం వైకల్యం కలిగి ఉంటే వికలాంగుడుగా గుర్తిస్తారు?
(ఎ) 30 శాతం (బి) 40 శాతం
(సి) 50 శాతం (డి) 60 శాతం

35.విలీన (సమ్మిళిత) విద్యను అందించే ఉపాధ్యాయుని బాధ్యత ?
(ఎ) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించటం
(బి) సహాయ పరికరాలను అందించే ఏర్పాటు చేయడం
(సి) సాధారణ విద్యార్థులతో కలిపి విద్యను బోధించటం
(డి) పైవన్నీ

36.మన రాష్ట్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య కోసం కృషిచేస్తున్న సంస్థ ?
(ఎ) రాజీవ్ విద్యామిషన్ (బి) జిల్లా విద్యాశిక్షణా సంస్థ
(సి) రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి (డి) ఏదీకాదు

37.ఈ క్రింది వానిలో ఒకటి అభ్యసన వైకల్యానికి సంబంధించినది ?
(ఎ) మస్తిష్క పక్షవాతం (బి) డిస్‌లెక్సియా
(సి) బుద్ధిమాంద్యం (డి) డౌన్స్‌సింద్రోం

38.6-14 సంవత్సరాల బాలికల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించటం కోసం 2003-04 సం॥నుంచి ప్రారంభించబడిన పథకం?
(ఎ) SSA (బి) మధ్యాహ్న భోజన పథకం
(సి) NPEGEL (డి) DPEP

39.ఒక విషయం లేదా వ్యక్తి యొక్క యోగ్యతను నిర్ధారించటానికి ఉపయోగించే ప్రమాణాలు ఏమిటి?
(ఎ) వైఖరి (బి) విలువ
(సి) అభిప్రాయం (డి) సహజసామర్థ్యం

40.మస్తిష్క పక్షవాతాన్ని ఎన్ని రకాలుగా వర్గీకరించొచ్చు?
(ఎ) 2 (బి) 3 (సి) 5 (డి) 8

41.జాతీయ పాఠ్య ప్రణాళికా చట్టం -2005కు అధ్యక్షత వహించింది ?
(ఎ) జనార్ధన్‌రెడ్డి (బి) ముదలియార్
(సి) శ్యాంపిట్రోడా (డి) యశ్‌పాల్

42.జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రంలో ఎన్ని అధ్యాయాలు ఉన్నాయి?
ఎ) 3 (బి) 4 (సి) 5 (డి) 6

43.జాతీయ పాఠ్యప్రణాళికా చట్రంలో లేని అధ్యాయం
ఎ) దృక్పథం (బి) అభ్యాసం
(సి) అభ్యసనం, జ్ఞానం (డి) సంస్థాగత సంస్కరణలు

44.అందరికీ నాణ్యతతో కూడిన విద్యను అందించాలని NCF-2005లో ఏ అధ్యయనంలో చెప్పారు?
ఎ) దృక్పథం (బి) అభ్యసనం, జ్ఞానం
(సి) పాఠశాల, తరగతి వాతావరణం
(డి) పాఠ్యాంశాలు, స్థాయిలు, మూల్యాంకనం

45.అభ్యాసకుల వికాసానికి, అభ్యాసానికి సంబంధించి సమగ్ర దృక్పథం ఏర్పర్చాలని NCF-2005లో ఏ అధ్యయనంలో చెప్పబడింది?
(ఎ) దృక్పథం (బి) అభ్యసనం, జ్ఞానం
(సి) పాఠశాల, తరగతి వాతావరణం
(డి) పాఠ్యాంశాలు, స్థాయిలు, మూల్యాంకనం

46. 2005లో అంతర్దృష్టితో కూడిన జ్ఞాన నిర్మాణం కోసం వివిధ సబ్జెక్టుల మధ్య గల జ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఏ అధ్యాయం చెప్పబడింది?
(ఎ) దృక్పథం (బి) సంస్థాగత సంస్కరణలు
(సి) పాఠశాల వాతావరణం (డి) అభ్యసనం, జ్ఞానం

47.జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం (NCF-2005) ప్రకారం అభ్యసనం, జ్ఞానానికి సంబంధించిన అంశం?
ఎ) ప్రయోగాత్మక పద్ధతుల ద్వారా క్రియాశీల అభ్యసనం
(బి) పిల్లల్లో ఆలోచనకు, కుతూహలానికి, ప్రశ్నించటానికి తగిన అవకాశం కల్పించటం
(సి) అభ్యసనంలో వైఫల్యం గల వారికి అవసరమైన నిర్దిష్ట కార్యక్రమాల రూపకల్పన (డి) పైవన్నీ

48.మాతృభాషలో బలమైన పునాది ఉంటేనే ఇంగ్లీషు బాగా వస్తుందని జాతీయ పాఠ్యప్రణాళికాచట్రం-2005లో పాఠ్యాంశాలు, పాఠశాలస్థాయిలు, మూల్యాంకనానికి సంబంధించి ఈ క్రింది వానిలో ఏ సబ్జెక్టుకు సంబంధించినది?
ఎ) గణితం (బి) భాష
(సి) విజ్ఞానశాస్త్రం (డి) సామాజిక శాస్త్రాలు

49.ఈ క్రింది వానిలో ఒకటి భాషకు సంబంధించినదికాదు?
(ఎ) మాతృభాషను విద్యా బోధనకు ఉత్తమ మాధ్యమంగా గుర్తించడం
(బి) భాషా సామర్థ్యాలైన భాషణ, శ్రవణం, పఠనం, లేఖనం సబ్జెక్టులు అతీతమైనవి
(సి) ప్రయోగాత్మక పద్ధతుల ద్వారా క్రియాశీల అభ్యసనం
(డి) ద్విభాషా సూత్రాన్ని అమలు చేయడానికి సరికొత్త ప్రయత్నం అవసరం.

50.నాణ్యమైన గణిత విద్య అందుబాటులో ఉండటం ప్రతి బిడ్డ హక్కు అని 'NCF-2005లో ఏ అధ్యాయంలో చెప్పారు?
(ఎ) దక్పథం (బి) అభ్యసనం, జ్ఞానం
(సి) పాఠ్యాంశాలు, పాఠశాల స్థాయిలు, మూల్యాంకనం
(డి) పాఠశాల, తరగతి గది వాతావరణం

జవాబులు:

(1) సి	(2) డి	(3) బి	(4) డి	(5) డి
(6) బి	(7) ఎ	(8) సి	(9) డి	(10) డి
(11) సి	(12) ఎ	(13) డి	(14) బి	(15) బి
(16) బి	(17) డి	(18) సి	(19) బి	(20) బి
(21) డి	(22) డి	(23) ఎ	(24) సి	(25) డి
(26) డి	(27) బి	(28) డి	(29) ఎ	(30) సి
(31) డి	(32) సి	(33) బి	(34) బి	(35) డి
(36) ఎ	(37) బి	(38) సి	(39) బి	(40) బి
(41) డి	(42) సి	(43) బి	(44) ఎ	(45) బి
(46) డి	(47) డి	(48) బి	(49) సి	(50) సి

సంపాదకీయం

గ్రేటా తెగువ

హిట్లర్, ముస్సోలినీలను మించి నరమేధం సాగిస్తున్న నెతన్యాహు సర్కారుపై, దానికి సమస్త వనరులను కట్టబెడుతున్న అమెరికా తీరుపై ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. పసిబిడ్డలు, మహిళలనుసైతం శత్రువులుగా చూస్తూ... సహాయ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన వారిని సైతం చంపుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం యువతను కదిలించివేస్తోంది. ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, పాలస్తీనా సంతతికి చెందిన యూరోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమా హసన్‌తోపాటు 12 మంది యువ కార్యకర్తల బృందం ఈ నెల 1న సిసిలీ నుంచి బ్రిటీష్ నౌక మాడ్‌లీన్‌లో గాజాకు బయల్దేరింది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ఆ స్థాయికి మించి 55 వేల మందికిపైగా అమాయకులను, అందులోనూ అత్యధికంగా మహిళలు, చిన్నారులను ఇజ్రాయిల్ పొట్టనపెట్టుకుంది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి కేంద్రాలతోసహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ నాశనం చేసింది. 20 లక్షలకుపైగా నివాసాలను భస్మీపటలం చేయడంతోపాటు డేరాల కింద తలదాచుకుంటున్న వారిని మాటిమాటికీ ఖాళీ చేయిస్తోంది. గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు తీసుకొచ్చే మానవతా సాయాన్ని సైతం అడ్డుకుంటోంది. పాలస్తీనా జాతి నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో మానవతా విపత్తులోకి నెట్టిన ఇజ్రాయిల్ దుర్మార్గం మత, జాతి ఉన్మాదులకు మానవత్వం ఉండదనడానికి మరో రుజువు. ఈ ఘాతుకాలన్నీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేయాలని, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి పిల్లల కోసం పాలు, ఆహార పదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవనావసరాలను అందజేసేందుకు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన బ్రిటీష్ నౌక మాడ్‌లీన్ బయల్దేరింది. గాజాకు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లోనే ఈ నౌకను ఇజ్రాయిల్ నిర్బంధించడం, సహాయం అందకుండా చేయడం అమానుషం. నిర్బంధంలోకి తీసుకున్న గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా నలుగురిని స్వదేశాలకు పంపివేసింది. ఇజ్రాయిల్ నిర్బంధంలోనే ఉన్న మిగిలిన వారు స్వదేశాలకు వెళ్లడానికి నిరాకరించి, ఆందోళన చేస్తున్నారు. తనను, తన సహచరులను అంతర్జాతీయ జలాల్లో కిడ్నాప్ చేశారన్న గ్రేటా ఇజ్రాయిల్ అధికారులు తమ పట్ల వ్యవహరించిన అమానవీయమైన తీరు పాలస్తీనియన్ల వేదనతో పోలిస్తే లెక్కలోకి రాదన్నారు. దిగ్బంధనాన్ని ఛేదించడం దేశాల చట్టపరమైన బాధ్యత, మనందరి నైతిక బాధ్యత అన్న ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఫ్రాన్సెసా అల్బనీస్ మాటలను లెక్కచేయని ఇజ్రాయిల్, అమెరికాల తీరు దుర్మార్గం. ఈ ప్రతిఘటన ద్వారా ఇజ్రాయిల్ నరమేధాన్ని మరోసారి అంతర్జాతీయ సమాజం ముందుంచిన గ్రెటా థన్‌బర్గ్ బృందం కృషి అభినందనీయం. ఇంతటి రాక్షసకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నేటికీ అమెరికా వంత పాడుతూనే ఉంది. గ్రెటాకు కాస్త కోపం ఎక్కువనుకుంటా, ముందుగా ఆమె కోపాన్ని తగ్గించుకునే క్లాసులకు వెళ్లాలంటూ ట్రంప్ ఉచిత సలహా ఇచ్చారు. ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి! నెత్తురు మండే శక్తులు నిండే సైనికులారా రారండి... అన్న శ్రీశ్రీ 'మరో ప్రపంచం' పిలుపు యువతకు అభ్యుదయ మార్గానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. అందువల్ల అటువంటి చచ్చు సలహాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఏమాత్రం ప్రభావితం చేయవు. ఇజ్రాయిల్ దుర్మార్గాలపై ఇటీవల అమెరికా గడ్డ మీద గర్జించిన యువ విజ్ఞాన వేత్త మేఘా ఎం వేమూరిని గుర్తు చేసుకోవడం అవసరం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజాలో విశ్వవిద్యాలయాలే లేకుండా పోయాయి' అంటూ తన భవిష్యత్‌ను సైతం పణంగా పెట్టి ప్రశ్నించిన ఆమె తీరు యువతకు స్ఫూర్తిదాయకం. పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడటమే నేరమన్నట్టు ప్రతిష్టాత్మక హార్వర్డ్ సహా పలు యూనివర్సిటీలకు నిధులను నిలిపివేస్తున్న, విద్యార్థులను విచక్షణా రహితంగా అరెస్టులు చేస్తూ, బేడీలు వేసి పంపిస్తున్న మితవాద ట్రంప్ పాలనలో భారత సంతతికి చెందిన మేఘా చూపినపాటి తెగువ చూపలేని మోడీ సర్కారు తీరు సిగ్గుచేటు. మనదేశంలో పెరుగుతున్న ఉన్మాదాన్ని ఆదిలోనే అడ్డుకోవడం ఎంత అత్యవసరమో ఇజ్రాయిల్ పరిణామాలు హెచ్చరిస్తున్నాయి. దురాక్రమణదారైన ఇజ్రాయిల్ పట్ల సందిగ్ధ, బుజ్జగింపు ధోరణిని ఇప్పటికైనా కేంద్రం విడనాడాలి. అమాయకుల ఊచకోతను, యుద్ధ నేరాలను ఖండించాలి. సైనిక, భద్రతా సహకారాన్ని నిలిపివేయాలి. శతాబ్దానికిపైగా పాలస్తీనాకు అండగా నిలిచిన మనదేశ చారిత్రక వైఖరిని కొనసాగించాలి. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు ఈ నెల 17న సంఘీభావ దినం పాటించాలన్న వామపక్షాల పిలుపునకు సమస్త ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు, పార్టీలు, శాంతికాముకులు మద్దతుగా నిలవాలి.

మహనీయుల మాట



సమాజం మతం మత్తులో పడకుండా వుండాలంటే, మూఢనమ్మకాలు తొలగిపోవాలంటే విద్యావిధానంలో మార్పు రావాలి.

- థామస్ అల్వా ఎడిసన్, ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

మిలిటరీ ముట్టడిలో లాస్ ఏంజల్స్ నగరం!

అంతర్జాతీయం

ఎం.కోటేశ్వరరావు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి, ఆర్థిక రాజధాని న్యూయార్క్, ప్రపంచ సినిమా హాలీవుడ్ రాజధాని లాస్ ఏంజల్స్. ఇప్పుడు ఈ నగరంపై ముట్టడికి అమెరికా మిలిటరీలోని నేషనల్ గార్డ్స్, మెరైన్లను అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దించాడు. 1965లో పౌరహక్కుల ప్రదర్శకులను అడ్డుకొనేందుకు అలబామా రాష్ట్రానికి అక్కడి ప్రభుత్వ అనుమతి లేకుండా నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ కూడా ఇదే మాదిరి మిలిటరీని పంపాడు, ఆ తరువాత ఇదే ప్రథమం. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. తమ అధ్యక్షుడు వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. స్థానికంగా ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినపుడు అమెరికాలో మిలిటరీని దించటం అసాధారణం. అలాంటిది కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.

ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెట్టాడు. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. న్యూయార్క్ నగరంలో వలస వచ్చిన కుటుంబాలకు చెందిన వారు 59 లక్షల మంది ఉండగా తరువాత 44 లక్షల మందితో ఈ నగరం ఉంది. మొత్తం జనాభాలో వీరు 33 శాతం మంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని పంపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించాడు. ఒకనాడు గొప్ప నగరంగా విలసిల్లిన దానిని విదేశీ చొరబాటుదార్లు, నేరగాళ్లు ఆక్రమించినట్లు ట్రంప్ వర్ణించాడు. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటికీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు, వారిలో ట్రంప్ ముందున్నాడు. ఐరోపా దేశాలలో కూడా ఇదే ధోరణి, ఎన్నికల సమస్యగా ఉంది.

ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది,

ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెట్టాడు. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. న్యూయార్క్ నగరంలో వలస వచ్చిన కుటుంబాలకు చెందిన వారు 59 లక్షల మంది ఉండగా తరువాత 44 లక్షల మందితో ఈ నగరం ఉంది. మొత్తం జనాభాలో వీరు 33 శాతం మంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని పంపింది. వలసదారులు శత్రుదేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించాడు.

అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది. చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధంగా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరించింది. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారి పాత్ర పెద్దది. అధికారికంగా నమోదు కాని వారి సంఖ్య గురించి అంచనాలు మాత్రమే, కోటి మందికి పైగా ఉంటారని ఒక అంచనా. శ్రామిక శక్తిలో రికార్డుల్లో నమోదు కాని వారితో సహా విదేశాల్లో జన్మించిన కార్మికులు 18.6 శాతం (2.91 కోట్ల మంది) అని 2023 కార్మిక శాఖ వివరాలు తెలిపాయి.అంతకు ముందు ఏడాది 18.1 శాతం ఉన్నారు. వీరిలో 47.6 శాతం మంది మెక్సికో, ఇతర లాటిన్ అమెరికా దేశాల నుంచి వచ్చిన వారు కాగా 25.1 శాతం ఆసియా ఖండం నుంచి ఉన్నారు. అధికారికంగా నమోదు కాని వారు 83 లక్షల మంది ఉన్నట్లు, వారిలో మెక్సికో నుంచి 30 శాతం, మధ్య, దక్షిణ అమెరికా దేశాల నుంచి 20, ఆసియా నుంచి 15 శాతం ఉన్నట్లు న్యూయార్క్ వలస అధ్యయన కేంద్రం అంచనా వేసింది. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.

కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డల్లాస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. జనాభాలో వలస వచ్చిన వారు 13.8 శాతం, వీరిలో కొందరు వాణిజ్యాలను కూడా ప్రారంభించారు, వారి ద్వారా 2022 ఒక్క ఏడాదే 110 బిలియన్ డాలర్ల రాబడి వచ్చింది. అమెరికన్ కమ్యూనిటీ సర్వే ప్రకారం వలస వచ్చిన వారు ఫెడరల్ ప్రభుత్వానికి 2022లో 383 బిలియన్ డాలర్లు, రాష్ట్ర, స్థానిక సంస్థలకు 196 బిలియన్ డాలర్లు రాబడి చేకూర్చారు. నమోదు కాని కార్మికులు, ఆదాయ, సామాజిక భద్రత పన్నులే మొత్తం వంద బిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి. చిత్రం ఏమిటంటే నిరుద్యోగ, ఆరోగ్య బీమా వారికి వర్తించకపోయినా పన్ను చెల్లించారు. 2033 నాటికి మరో 5.2 శాతం వలస కార్మికులు పెరుగుతారని వారి వలన ఏడు లక్షల కోట్ల డాలర్ల మేర తోడవుతుందని, జిడిపి 8.7 లక్షల కోట్ల డాలర్లు పెరగటంతో పాటు ఫెడరల్ ప్రభుత్వానికి 1.2 లక్షల కోట్ల పన్ను ఆదాయం పెరిగి, 900 బిలియన్ డాలర్ల లోటు తగ్గుతుందని అంచనాలు వెలువడ్డాయి. వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు, లబ్ధి పొందే కార్పొరేట్లు సహిస్తారా? వలస కార్మికులను వెనక్కు పంపుతానని ట్రంప్ పెద్ద ప్రకటనలు చేస్తున్నాడు. అందరినీ పంపాలంటే ఏడాదికి 500 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతాయని, రానున్న పది సంవత్సరాలలో కార్మికుల కొరత ఏర్పడుతుందని, జిడిపి 5.1 లక్షల కోట్ల డాలర్లు తగ్గుతుందని తెలిసినా వ్యాపారవేత్తగా, లాభనష్టాలు తెలిసిన ట్రంప్ అలాంటి పనులకు ఎందుకు పాల్పడుతున్నట్లు?

ఎన్నికలకు ముందే వలస కార్మికులను పంపివేస్తానని ట్రంప్ వాగ్దానం చేశాడు. ఇప్పుడు లాస్ ఏంజల్స్ నగరంలో చిచ్చు పెట్టాడు. సైన్యాన్ని వెనక్కు తీసుకోవాలని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ గవిన్ న్యూసమ్ డిమాండ్ చేశాడు, ట్రంప్ చర్య రాష్ట్ర సార్వభౌమత్వాన్ని హరించటమే అన్నాడు. శాంతి భద్రతలకు విఘాతం కలగాలని వాంఛిస్తున్న ట్రంప్‌కు అలాంటి అవకాశం ఇవ్వవద్దని పౌరులను కోరాడు. నగర మేయర్ కరేన్ బాస్ కూడా గవర్నర్‌ను సమర్ధిస్తూ ట్రంప్ చర్య అశాంతిని రెచ్చగొట్టినట్లు ఆమె వ్యాఖ్యానించారు. నగర కౌన్సిల్లోని 15 మంది సభ్యులు కూడా మిలిటరీ చర్యను ఖండించారు. వారి వైఫల్యం కారణంగానే తాను మిలిటరీని పంపినట్లు ట్రంప్ సమర్ధించుకున్నాడు.ట్రంప్‌ను సమర్ధించే మితవాద మీడియా నిరసన తెలుపుతున్నవారి మీద దుమ్మెత్తిపోస్తూ వార్తలు ఇస్తున్నది. 2024 నవంబరులో నగరపాలక సంస్థ వలసదారులను రక్షించేందుకు "శరణ నగరం" అని ఏకగ్రీవంగా తీర్మానించింది. వలస నిరోధ అధికారులను అడ్డుకునేందుకు ఈ నిర్ణయం చేశారు. అంతకు ముందు వలసదారులను బహిష్కరిస్తామని ట్రంప్ వాగ్దానం చేశాడు. మిలిటరీని దించటాన్ని డెమోక్రటిక్ పార్టీకి చెందిన 22 రాష్ట్రాల గవర్నర్లు ఒక ప్రకటనలో ఖండించారు. ట్రంప్ అధికార దుర్వినియోగం, దుర్మార్గమైన, విభజించే చర్య అన్నారు. మెక్సికన్లు లాస్ ఏంజల్స్ నగరంలో నివశించటాన్ని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ సమర్ధించారు. వారు మంచి వారు, నిజాయితీ పరులు, నేరస్తులు కాదు, తమ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు, మెరుగైన జీవితం కోసం వారంతట వారే వెళ్లారని ఆమె అన్నారు. నిరసనకారులు అమెరికా పతాకాలతో పాటు మెక్సికో జాతీయ జెండాలను కూడా ప్రదర్శించుతున్నారు. వాటిని చూపుతూ చూడండి విదేశీయులు మన దేశాన్ని ఎలా ఆక్రమించుకున్నారో వారిని బయటికి పంపవద్దా అంటూ రెచ్చగొడుతున్నారు. తాము అమెరికాకు వలస వచ్చామని, ఇక్కడే పిల్లలను కని పౌరులమయ్యామని, తమ వారసత్వానికి చిహ్నంగా మెక్సికో పతాకాలను ప్రదర్శిస్తూ దమనకాండకు నిరసన తెలుపుతున్నట్లు ప్రదర్శకులు సమర్ధించుకుంటున్నారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్నవారిని రెచ్చగొట్టేందుకు ముసుగులు ధరించిన రహస్య పోలీసులను వినియోగించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిరసన కారులు అనుమానం వచ్చి ఎవరని ప్రశ్నిస్తే సమాధానం లేకపోగా బెదిరింపులకు దిగుతున్నారు. ముసుగులు ధరించిన ఐసిఇ సిబ్బంది ఒక రెస్టారెంటులో చొరబడి వంటవారిని అదుపులోకి తీసుకోవటంతో కస్టమర్లు అడ్డం తిరిగి ప్రశ్నించారు. ఇలాంటి ఉదంతాలు ఎన్నో. అవాంఛనీయ చర్యలకు పాల్పడి ఆ నెపాన్ని వలస కార్మికులు మీద నెట్టే కుట్ర కనిపిస్తోంది. ఇలాంటి దుర్మార్గం ఫాసిస్టులు మాత్రమే చేయగలరన్నది చరిత్ర చెప్పిన సత్యం. తమకు అడ్డుపడితే గవర్నర్, నగర మేయర్లనూ అరెస్టు చేస్తామని ట్రంప్ యంత్రాంగం బెదిరించింది. ఈ దమనకాండకు నిరసనగా అనేక నగరాల్లో ప్రదర్శనలు జరపాలని పిలుపు నిచ్చారు. కార్మిక నేతల అరెస్టును కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. వలస వచ్చిన వారిపై రాజ్యమే హింసాకాండకు పూనుకుందని కార్మిక సంఘాలు విమర్శించాయి. అనేక మంది స్థానిక అమెరికన్లు వలస వచ్చిన వారు తమ సోదరులే అంటూ మద్దతు తెలుపుతున్నారు. దమనకాండ అమెరికా విలువలకే వ్యతిరేకమని టీచర్స్ యూనియన్ ఒక ప్రకటనలో విమర్శించింది. ట్రంప్ జారీ చేస్తున్న ఆదేశాలను చూస్తుంటే నియంతృత్వం వైపు దేశాన్ని నడిపిస్తున్నట్లుందని డెమోక్రటిక్ సోషలిస్టు సెనెటర్ బెర్నీ శాండర్స్ విమర్శించాడు. ఒకవైపు ప్రతికూల పన్నులతో ప్రపంచ దేశాల మీద దాడికి దిగిన ట్రంప్ దేశీయంగా వలసలు వచ్చారనే పేరుతో మిలిటరీ దాడులకు దిగాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో ముదురుతున్న సమస్యలకు ప్రతిరూపాలే ఈ దాడులు. అందువలన అమెరికా సాధారణ పౌరులతో పాటు యావత్ ప్రపంచమూ డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గాలపై గళమెత్తాలి !

★

సుబ్రమణ్యం

సెటైర్

సిలబస్ మార్చాల్సిందే

"నేను వస్తూంటే కొన్ని చోట్ల ఎర్ర జండాలు కనిపించాయి నాయకా. ఏమిటో చూద్దామని పోతే వాళ్ళెవరో కమ్యూనిస్టులట. ప్రచారం చేస్తున్నారు. "క్రూర మృగాలైనా ఆకలైతేనే చంపుతాయి. కడుపు నిండితే మూలకి పోతాయి. కాని ఈ కార్పొరేట్ మృగాల ఆకలి ఎన్నటికీ తీరదు. లాభాలు మింగుతున్నకొద్దీ వాళ్ళ ఆకలి ఇంకా పెరుగుతోంది. అందుకే రోజుకు 8 గంటల పనిని కాస్తా 12 గంటలకి పెంచేశారు. అలాంటి మృగాల సేవలో మనం ఎన్నుకున్న నాయకులు మునిగితేల్తున్నారు. మనకి కనీసం అడివిలో ఉండే సాధు జంతువులపాటి తెలివితేటలైనా లేకపోతే ఎలా? అవి తమను చంపితినే క్రూర మృగం ఎదురైతే వెంటనే తప్పించుకుని పారిపోతాయి. బలం ఉంటే ఎదురుదాడి చేస్తాయి. కాని మనం మాత్రం అలా కాకుండా మనని పీక్కు తినే ఆ క్రూరమృగాలనే ఆరాధిస్తున్నాం. ఇకనైనా మేల్కొని మనల్ని మనం కాపాడుకుందాం" అంటూ మన రాజ్యాన్ని మెచ్చుకుంటున్నారు నాయకా!" అంది గూఢచారి డేగ.
"వెంటనే అలాంటి ఎర్ర జెండాలని కొన్నింటిని తెప్పించండి. మన కుర్ర జంతువులకి చైతన్యం, రక్షణ రెండూ ఉంటాయి" అంది ఏనుగు.

సమాజంలో మనుషుల సంగతేమో గాని అడవిలో జంతువులకి తెలివితేటలు పెరుగుతున్నాయి. అక్కడ ఇప్పుడు సాధు జంతువులన్నీ ఒక పార్టీ వేరేగా పెట్టుకుని ఏనుగును తమ నాయకుడిగా ఎన్నుకున్నాయి. నాయకుడికి కావలసిన లక్షణాలు ఆ ఏనుగుకి ఉన్నాయి. తెలివితేటలు, జ్ఞాపకశక్తి ఎక్కువ. వాటితోబాటు బలమూ ఎక్కువే. సింహాలు, పెద్దపులులు సైతం ఏనుగును ఎదిరించి తట్టుకోలేవు. సాధు జంతువుల మధ్య విలసిల్లిన కొత్త చైతన్యం, దాని నుండి పెరిగిన ఐక్యత కారణంగా క్రూర జంతువులు కష్టాల బారిన పడ్డాయి. గతంలో తమ పేరే మధ్యలో పెట్టుకున్న ఒక తెలుగాయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మృగరాజుల డెలిగేషన్ ఆయన్ని కలిసి తమ గోడును విన్నవించుకున్నాయి. అప్పుడు ఆయన దయతలిచి అభయారణ్యాలు అని ఏర్పాటు చేశాడు. అక్కడ క్రూర మృగాలకు అభయం దొరుకుతుందని మృగరాజుల బృందానికి హామీ ఇచ్చాడు. ఐనా, క్రూర మృగాలన్నీ "అంతరించిపోతున్న వన్యప్రాణుల జాబితాలో" క్రమంగా చేరిపోతున్నాయి. సాధు జంతువులకు ఆ బాధ ఏమీ లేకుండా అవన్నీ హాయిగా ఉన్నాయి.

తెలివితేటల అవసరాన్ని గ్రహించిన ఏనుగురాజు ఒక స్కూలును ఏర్పాటు చేశాడు. అందులో కుర్ర జంతువులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఆత్మరక్షణ కోర్సుకు అడవి దున్న శిక్షకుడు. శరీర దారుఢ్యానికి గుర్రం శిక్షకుడు. గూఢచర్యానికి కాకి, కాపలా కోర్సుకు కుక్క- ఇలా రకరకాల కోర్సులు ప్రవేశ పెట్టారు. తాజాగా పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సు కూడా మొదలెట్టారండోయ్!

ఓ రోజు ఈ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ టీచరుగా చేరిన గాడిదను ఒక కుర్ర జింక ఇలా అడిగింది:"టీచర్! టీచర్! మరేమో, మనకన్నా మనిషి అనేవాడు దేనిలో గొప్ప?"

అందుకా గాడిద ఇలా జవాబు చెప్పింది: "మనిషి కన్నా వేగంగా పరిగెత్తే జంతువులు చాలా ఉన్నాయి. మనిషి కన్నా వాసన పసిగట్టే శక్తి కూడా మనకు ఎక్కువ. మనిషి కంటి చూపు కూడా అంత గొప్పదేం కాదు. ఎండను తట్టుకోలేడు, వానలో తడిస్తే జబ్బు తెచ్చుకుంటాడు. శీతాకాలంలో చలికి వణికి చస్తాడు. కాని, మనిషి చేతులు పనిముట్లను పట్టుకోవడానికి వీలుగా ఉన్నాయి. వాటితో పనిముట్లను తయారు చేసి వాటిని వాడడం మొదలెట్టాక మనిషికి క్రమంగా తెలివితేటలు పెరిగిపోతున్నాయి. అందుకే తనకన్నా ఎంతో బలంగా ఉండే జంతువులన్నింటినీ బంధించేయ గలుగుతున్నాడు. గాలిలో ఎగురుతున్నాడు, సముద్రాలు దాటేస్తున్నాడు. మనం కూడా ఆ మనిషి తెలివితేటలను నేర్చుకోగలిగితే ఇక మనకి తిరుగు ఉండదు". దీంతో ఆ కుర్ర జంతువులన్నీ బాగా మోటివేట్ అయ్యాయి.

కొన్నాళ్ళు గడిచాయి. ఒకరోజు గూఢచారులు ఏనుగురాజుకి చాలా ఆందోళనకరమైన సమాచారాన్ని అందించారు. దాని ప్రకారం, కుర్ర సాధు జంతువులలో కొన్ని సింహాలు, పులులు వగైరాలు ఉండే అభయారణ్యాల లోకి వెళ్ళడం ప్రారంభించాయట. వాటిలో కొన్ని తిరిగిరావడం లేదట. వాటి జాడ తెలియడం లేదట. బహుశా అవి సింహాలకు, పులులకు ఆహారం అయిపోయివుండొచ్చని కర్ణాకర్ణిగా తెలుస్తోంది. ఏనుగురాజు కలవరపడ్డాడు. వెంటనే ఆ కుర్ర జంతువులను సమావేశపరిచాడు. తాను గూఢచారుల నుండి విన్నది నిజమేనా అని అడిగేడు. ఆ కుర్ర జంతువులు నిజమేనంటూ తలలు, తోకలు ఊపాయి. అక్కడికెందుకు వెళ్తున్నారు? అనడిగాడు.

"అలా శత్రువుల దగ్గరికి వెళ్ళడం, వాళ్ళని చూడడం, అంతేగాక కుదిరితే వాళ్ళతో చెలిమి చేయడం, క్రమంగా తామూ ఆ క్రూర జంతువులలాగే తయారు అవడానికి ప్రయత్నించడం అనేది మనుషుల నుండి నేర్చుకున్నాం." అని అవి చెప్పాయి.

"ఆ మనుషుల నుండి నేర్చుకోమని మీకు ఎవరు చెప్పారు?" అని ఏనుగురాజు అడిగాడు.

"స్కూల్లో మా పర్సనాలిటీ డెవలప్‌మెంట్ టీచర్ గాడిద గారు చెప్పారు నాయకా" అని కుర్ర జంతువులు అన్నాయి.

"వెంటనే ఆ గాడిదను ప్రవేశ పెట్టండి" అని ఘీంకరించింది ఏనుగు రాజు.

"అయ్యా! మనుషులు శారీరకంగా బలహీనులు అయినా ప్రపంచాన్ని డామినేట్ చెయ్యగలడానికి కారణం వారి తెలివితేటలు కనుక ఆ తెలివితేటలను నేర్చుకోమని మాత్రమే నేను చెప్పానండీ" అని గాడిద తన సంజాయిషీ ఇచ్చుకుంది. అందులో తప్పేముందని ఏనుగు రాజుకు కూడా అనిపించింది. మళ్ళీ ఆ కుర్ర జంతువులను పిలిపించింది.

"మనుషుల నుండి మీరు ఏం నేర్చుకున్నారు?" అని అడిగింది.

"మరేమోనండీ, ఆ మనుషులలో చాలామంది రెక్కాడనిదే డొక్కాడని వాళ్ళు మన సాధు జంతువులలాగా. కాని అదే మనుషుల వేషంలో కొందరు-కొందరంటే వెయ్యి మందిలో ఒక్కరు- మాత్రం మన క్రూర జంతువుల లాగా ఈ మనుషుల కష్టాన్ని కొల్లగొడుతున్నారు. కాని అదేం విచిత్రమో గాని ఈ



సాధు మనుషులలో చాలా ఎక్కువమంది మాత్రం ఆ క్రూర మనుషులంటే చాలా భక్తితో, భయంతో ఉంటున్నారండీ. కష్టపడి పని చేసేవాళ్ళంతా ఏ పనీ పాటూ చేయని క్రూరులకి లొంగి వుంటున్నారండీ. అలా లొంగి వుండడమే చాలా గొప్ప అని అక్కడి నాయకులు వాళ్ళకి రోజూ చెప్తున్నారండీ. అది చూసి మాకు అలా ఉండడం వల్లే మనిషి ఇంత గొప్పవాడయ్యాడేమో అని అనిపించిందండీ. అందుకే మేమూ గొప్పవాళ్ళవుదామని అభయారణ్యాలకు పోతున్నామండీ." అని ఆ కుర్ర జంతువులు బదులిచ్చాయి.

"అదేమిటి? మనుషుల్లో ఈ వైపరీత్యం ఎప్పటి నుంచి?" అని ఏనుగురాజు అడిగాడు.

సమాచార మంత్రి కాకి "కొన్ని దశాబ్దాల కిందటే ఈ వైపరీత్యం మొదలైంది నాయకా! గత కొంత కాలంగా భూమ్మీద నాయకులుగా ఉన్నవాళ్ళు తమను గెలిపించిన ప్రజల్ని రక్షించే బదులు వారి శ్రమను కొల్లగొట్టే క్రూర మానవులనే సేవిస్తున్నారు. వారినే కీర్తిస్తూ వారికోసమే పని చేస్తున్నారు." అని జవాబిచ్చింది.

"మరైతే అలాంటి వాళ్ళని ఎందుకు నాయకులుగా ఎన్నుకుంటున్నారు?" అని ఏనుగు అడిగింది.

"అదే విచిత్రం నాయకా! మానవుల్లో మన దగ్గర లేనివి కొన్ని ఉన్నాయి. అవి కుల విభేదాలు, మత విద్వేషాలు, మూఢ నమ్మకాలు, ఆడాళ్ళ కన్నా మగాళ్ళు గొప్ప అనే జబ్బు లాంటివి. వాటికి తోడు డబ్బు అనే బొత్తిగా పనికిరాని పదార్థం ఒకటుంది. వీటన్నింటినీ వాడి ఆ దొంగ నాయకులు గెలిచేస్తున్నారు." అని కాకి బదులిచ్చింది.

"ఒక కులం మనిషి నాయకుడైతే కనీసం ఆ కులంలోని వాళ్ళందరినీ కాపాడతాడా?" అని ఏనుగు అడిగింది.

"అబ్బే! అలాంటిదేమీ ఉండదు. నిజానికి ఆ నాయకుల్లో అన్ని కులాలవాళ్ళూ ఉంటారు. కాని అందరూ గెలిచాక ఆ కులాన్ని పక్కన పెట్టి క్రూర మానవుల సేవలో మునిగిపోతారు. అన్ని కులాల సాధు మానవులనూ పీక్కు తింటూంటారు." అంది కాకి.

"అప్పుడా సాధు మానవులంతా తిరగబడాలి కదా?" సందేహం వెలిబుచ్చింది ఏనుగు.

"అదే మాయ నాయకా! తమను ఆ క్రూర మానవులు దోపిడీ చేస్తున్నారని గాని, తామెన్నుకున్న నాయకులు తమల్ని మోసం చేస్తున్నారని గాని ఈ సాధు మానవులు గమనించడం లేదు." అంది కాకి.

"ఇదేం విచిత్రం? ఆ పాటి కూడా తెలుసుకోలేని వాళ్ళకి తెలివితేటలు ఉన్నాయని మనం ఎలా అనుకోగలం?" అని ఏనుగు అడిగింది. అనుకోలేం అని సభలోని జంతువులన్నీ ఏకగ్రీవంగా తలలూపాయి.

"ఐతే మన స్కూల్లో సిలబస్ మార్చండి! మనని చంపి తినే క్రూర మృగాలు ఎదురైతే వెంటనే తప్పించుకునే తెలివితేటలు మనకున్నాయి. అవి చాలు మనం బతకడానికి. ఆ పాటి తెలివి కూడా లేని ఆ మానవుల తెలివితేటలు మనకొద్దు." అని ఏనుగు ఆదేశాలు ఇచ్చేసింది. ఇంతలో సభలోకి ఒక గూఢచారి డేగ వచ్చి "ఒక శుభవార్త నాయకా!" అంది.

ఏమిటో చెప్పమనగానే ఇలా చెప్పింది: "నేను వస్తూంటే కొన్ని చోట్ల ఎర్ర జండాలు కనిపించాయి నాయకా. ఏమిటో చూద్దామని పోతే వాళ్ళెవరో కమ్యూనిస్టులట. ప్రచారం చేస్తున్నారు.

"క్రూర మృగాలైనా ఆకలైతేనే చంపుతాయి. కడుపు నిండితే మూలకి పోతాయి. కాని ఈ కార్పొరేట్ మృగాల ఆకలి ఎన్నటికీ తీరదు. లాభాలు మింగుతున్నకొద్దీ వాళ్ళ ఆకలి ఇంకా పెరుగుతోంది. అందుకే రోజుకు 8 గంటల పనిని కాస్తా 12 గంటలకి పెంచేశారు. అలాంటి మృగాల సేవలో మనం ఎన్నుకున్న నాయకులు మునిగితేల్తున్నారు. మనకి కనీసం అడివిలో ఉండే సాధు జంతువులపాటి తెలివితేటలైనా లేకపోతే ఎలా? అవి తమను చంపి తినే క్రూర మృగం ఎదురైతే వెంటనే తప్పించుకుని పారిపోతాయి. బలం ఉంటే ఎదురుదాడి చేస్తాయి. కాని మనం మాత్రం అలా కాకుండ మనని పీక్కు తినే ఆ క్రూర మృగాలనే ఆరాధిస్తున్నాం. ఇకనైనా మేల్కొని మనల్ని మనం కాపాడుకుందాం" అంటూ మన రాజ్యాన్ని మెచ్చుకుంటున్నారు నాయకా!"

"వెంటనే అలాంటి ఎర్ర జెండాలని కొన్నింటిని తెప్పించండి. మన కుర్ర జంతువులకి చైతన్యం, రక్షణ రెండూ ఉంటాయి" అంది ఏనుగు.

★

ప్రియుడిని పెళ్లి చేసుకునేందుకే..

- 'హనీమూన్' కేసులో వెలుగులోకి కీలక విషయాలు

భోపాల్ : మేఘాలయ హనీమూన్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తన భర్త రాజా రఘువంశీని హతమార్చి కొంతకాలం వితంతువుగా జీవించి ఆ తర్వాత ఈ కేసులో ప్రధాన సూత్రధారి రాజ్ కుష్వాహను వివాహం చేసుకునేందుకే సోనమ్ రఘువంశీ యత్నించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మంగళవారం తెలిపింది. అతన్ని పెళ్లి చేసుకోవడానికి కుటుంబాన్ని ఒప్పించాలని యోచించినట్లు పేర్కొంది. పోలీసుల కథనం ప్రకారం.. రాజా, సోనమ్ హనీమూన్ సమయంలో మేఘాలయలో తప్పిపోయారు. కొద్దిరోజులకు రాజా మృతదేహం లభ్యమైంది. సోనమ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు సోనమ్ కాల్‌డేటా ఆధారంగా కుష్వాహను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. అతను పట్టుబడిన కొద్దిసేపటికే సోనమ్ కూడా ఉత్తరప్రదేశ్‌లోని పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	విజయలక్ష్మి ట్రేడర్స్, దబ్బూరి శ్రీనివాసరావు, దబ్బూరి నాగమల్లేశ్వర్ మరియు పొన్నగంటి హుస్సేన్ రావు/ పాట్నర్స్ దబ్బూరి శ్రీనివాసరావు మరియు దబ్బూరి నాగమల్లేశ్వరి ద్వారా ప్రాతినిధ్యం, ప్లాట్ నం.సి5/455 మార్కెట్ యార్డ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004/ 788305500019	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం గుంటూరు జిల్లా, నల్లపాడు మండలం, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్, తురకపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, డో.నం.507 రెసిడెన్షియల్ ఇంటి సైట్ పరిధి 225.00 చ.గ.లు. హద్దులు (కొలిచే ఏరియా 225.00 చ.గ.లు. (కొలిచే ఏరియా 225.00 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : విక్రేతకు చెందిన ఆస్తి, దక్షిణం : పంచాయతీ రోడ్డు, తూర్పు : పొన్నగంటి వెంకట స్వామి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : పొన్నగంటి వెంకట స్వామి మరియు ఇతరులకు చెందిన ఆస్తి. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 జూన్, 2025	February 01,2025 Rs. 81,18,530.33/-	ఆంధ్రప్రదేశ్ మరియు గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
అధీకృత సెక్రెటరీ
తేది : 11 జూన్, 2025, ప్రదేశం : గుంటూరు (ఆంధ్రప్రదేశ్) **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	శ్రీ.శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్, బొల్లిముంత రజిని మరియు బి.శ్రీనివాసరావు/ ప్రొప్రైటర్. బి.శ్రీనివాసరావు ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.4-9-50, 4వ లైన్, నాయుడుపేట, కొరిటేపాడు, గుంటూరు-522007/ 788305500008	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కృష్ణాజిల్లా/ ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ టౌన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్, ఎన్.టి.ఎస్.నం.15, పాత డో.నం.18-10-4, కొత్త డో.నం.18-10/1-4, మున్సిపల్ పాత మూల్యాంకనం నం.17275ఎఫ్, మున్సిపల్ కొత్త మూల్యాంకనం నం.122543, కేదారేశ్వరపేట యొక్క బ్లాక్ నం.3, రెవెన్యూ వార్డు నం.8, మున్సిపల్ వార్డు నం.18 వద్ద ఆర్‌సిసి ఆస్బెస్టోస్ రూఫ్ ఇల్లు మరియు సైట్ కవర్‌చేయబడిన పరిధి 108 చ.గ.లు. ఒపీనియన్ షెడ్యూల్ ఆస్తి ఉన్న హద్దులు (కొలిచే ఏరియా 108 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : డి.నరసయ్యకు చెందిన ఆస్తి- 79.02", దక్షిణం : ప్రసాద్ భార్యకు చెందిన ఆస్తి-79.02", తూర్పు : మున్సిపల్ రోడ్డు-12.03" పడమర : సర్కారుకు చెందిన ఆస్తి-12.02". లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 జూన్ 2025	February 12,2025 Rs. 51,56,269.65/-	గుంటూరు మరియు పశ్చిమ గోదావరి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
అధీకృత సెక్రెటరీ
తేది : 11 జూన్, 2025, ప్రదేశం : గుంటూరు మరియు పశ్చిమ గోదావరి **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	గేర దిలీప్‌చంద్ర సోనీ మరియు నిర్మల గేర/ ప్లాట్ నం.12 మరియు 13 శ్రీ శ్రీనివాస టోపాజ్ గోరంట్ల గుంటూరు గుంటూరు-522020/ LBCHE00005131075	సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.3867/2019 ఎ షెడ్యూల్ : గుంటూరు జిల్లా, కొరిటేపాడు సబ్ డివిజన్, తాలూక, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో గోరంట్ల, సెయింట్ ఆన్స్ కాలేజి వెనుక గోరంట్ల గ్రామం తాలూక, డో.నం.471, ఎ.లు. 11-33 సెంట్లు. ఎ.లు. 2-00 సెంట్లు. స్థలం ప్లాట్ నం.13 స్థలంలో 301 చ.గ.లు. స్థలం ఉత్తరం వైపు భాగం 293 చ.గ.లు. "శ్రీ శ్రీనివాస టోపాజ్" అపార్టుమెంట్ భవనం మరియు దీని సరిహద్దులు : తూర్పు : 33 అ.లు. వెడల్పు రోడ్డు సరిహద్దు 74 అ.లు.- 3 ఇం.లు., దక్షిణం : కావూరు లక్ష్మీ భ్రమరాంభ స్థలం సరిహద్దు 72 అ.లు., పడమర : అల్లాడి వెంకటేశ్వర్లు స్థలం సరిహద్దు 74 అ.లు.-3 ఇం.లు., ఉత్తరం : ఇతరుల స్థలం సరిహద్దు 72 అ.లు. ఈ సరిహద్దుల స్థలం 594 చ.గ.లు. లేదా 496-64 చ.మీ.లు. బి షెడ్యూల్ : పైన పేర్కొన్న ఎ షెడ్యూల్ స్థలం పేర్కొనబడని అవిభక్త 34.45 చ.గ.లు. లేదా 28.80 చ.మీ.లు. స్థలం, "శ్రీ శ్రీనివాస టోపాజ్" అపార్టుమెంట్ భవనం 4వ అంతస్తు సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.503 తో ఫ్లింత్ ఏరియా 960 చ.అ.లు. (సాధారణ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా) మూల్యాంకనం నం.1021189665, ఈ రెండు పడకగదుల ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ టుస్కై మరియు లిఫ్ట్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ స్పేస్. ఈ సరిహద్దుల ఫ్లాట్ మధ్య కరెంటు కనెక్షన్ ఎస్‌సి నం.1122401006212. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 జూన్, 2025	15/02/2025 Rs. 18,06,742.74/-	చెన్నై మరియు గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 11 జూన్, 2025, ప్రదేశం : గుంటూరు **అధీకృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.
IDFC FIRST Bank

అనుబంధం- IV (రూల్ 8(1)
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3) తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు చెల్లింపు/ రియలైజేషన్ వరకు డిమాండ్ నోటీసులో తేది నుండి డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనం చేసుకున్నారు.

లోన్ అకౌంట్ నంబరు	రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు	తనఖా ఆస్తుల వివరణ	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు బకాయి మొత్తం (రూ.)	స్వాధీనత తీసుకున్న తేది మరియు విధానం
34035108	1. నీలిశెట్టి శ్రీనివాస్, 2. నీలిశెట్టి సుబ్బారావు	ఆంధ్రప్రదేశ్-521157, కృష్ణాజిల్లా, పామర్రు గ్రామం మరియు మండలం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.268/10, మూల్యాంకన ంనం.2746, కొత్త డో.నం.23-113 కమర్షియల్ భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలత 45 చ.గ.లు. మరియు **హద్దులు : తూర్పు : శివాలయం బజారు, పడమర : ఇతరులకు అమ్మబడిన సైట్, ఉత్తరం : పంచాయతీ బజారు, దక్షిణం : నీలిశెట్టి వెంకట శివ రామకృష్ణ ప్రసాద్ షాప్ ఆస్తి మధ్య సరిహద్దు గోడ.**	29.01.2025	Rs. 11,50,886/-	06.06.2025 స్వాధీనత
41219846 & 72840316	1. కొడవల్లి రాంబాబు, 2. కొడవల్లి పుష్పవతి	ఆంధ్రప్రదేశ్, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ మండలం, కృష్ణ, బొమ్ములూరు గ్రామ పంచాయతీ, గంగధారపురం గ్రామం వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.40/1, మూల్యాంకనం నం.625, ఆర్‌సిసి భవనం బేరింగ్ డో.నం.5-70 సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 230 చ.గ.లు. మరియు **హద్దులు : తూర్పు : నూర్జహాన్ బేగం సైట్, పడమర : యార్లగడ్డ కోటేశ్వరమ్మ సైట్, ఉత్తరం : గోగినేని బుల్లమ్మ సైట్, దక్షిణం : వల్లూరిపల్లి షమీల రాణి సైట్.**	15.02.2025	Rs 13,84,229.22/-	06.06.2025 స్వాధీనత

ప్రత్యేకించి రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు రియలైజేషన్/చెల్లింపు వరకు డిమాండ్ నోటీసు తేది నుండి డిమాండ్ నోటీసులో వివరించబడిన మొత్తం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి తిరిగి చెల్లించి జరుపవలెను.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
తేది : 06.06.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

గ్రెటా థన్‌బర్గ్ వెనక్కి..

- ఇజ్రాయిల్ బలవంతపు చర్యపై ప్రజాగ్రహం

పవన్ కళ్యాణ్ నటిస్తున్న మరో చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' చిత్రం తర్వాత హరీష్, పవన్ కాంబోలో రూపొందుతున్న చిత్రమిది. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం చాలా కాలం తర్వాత షూటింగ్‌కి సిద్ధం అయ్యింది. మంగళవారం (జూన్ 10) నుంచి హైదరా బాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో చిత్రీకరణ పునః ప్రారంభం అయ్యినట్టు సమాచారం. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ లేని సన్నివేశాలతో షూటింగ్ ప్రారంభించినట్టు తెలుస్తోంది. జూన్ 12 లేదా 13వ తేదీన పవన్ సెట్స్ లో జాయిన్ అవుతారని వార్తలు వస్తున్నాయి. ఈ షెడ్యూల్ మొత్తం 30 రోజుల పాటు జరగనుంది. చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

4న తమ్ముడు విడుదల



శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ కథానాయకుడిగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందు వల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్ వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వస్తిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దిత్య తాము చెప్పడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్లు గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి 'మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి' అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స్‌మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం సినీ ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఈ సినిమాతో అందించ బోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. ఓ మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుందని నిర్మాతలు చెప్పారు.

13న 'కన్నప్ప' ట్రైలర్ విడుదల

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'కన్నప్ప'. ముకేష్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 27న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ప్రచార కార్యక్రమా లు దేశవ్యాప్తంగా జరుగు తున్నాయి. ఈనెల 13న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నామని చిత్ర ప్రతినిధులు ప్రకటించారు. సరిగ్గా సినిమా విడుదలకు రెండు వారాల ముందు ట్రైలర్ విడుదల అవుతోంది. మంచు విష్ణు కథానాయకుడిగా నటించి నిర్మించిన ఈ సినిమాలో ప్రభాస్, అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్, మోహన్‌బాబు, కాజల్ ఇలా చాలామంది ప్రముఖులు ఈ సినిమాలో అతిథి పాత్రలు పోషించారు. టెక్నీషియన్స్ కూడా బాలీవుడ్‌కి చెందిన వాళ్లు పనిచేశారు. ట్రైలర్ విడుదల కోసం అభిమానులు ఎదురుచూపులు చూస్తున్నారు.

'గద్దర్' అవార్డుల ట్రోఫీ ఇదే..

తెలంగాణ ప్రభుత్వం పదేళ్ల తర్వాత గద్దర్ అవార్డుల పేరుతో సినిమా అవార్డు లను ప్రకటించింది. ఇప్పటికే విజేతలను ప్రకటించిన ప్రభుత్వం.. ఈ నెల 14న హైటెక్స్ వేదికగా వేడుకలను నిర్వహించ బోతోంది. ఈ సందర్భంగా గద్దర్ అవార్డుల మెమెంటోను తాజాగా తెలంగాణ ప్రభుత్వం రిలీజ్ చేసింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, సినిమా టోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. చేతికి రీల్ చుట్టుకున్నట్టు ఉండి.. పైన చేతిలో డప్పు పట్టుకున్నట్టు ఈ మెమొంటో ఉంది. ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించి నట్టు తెలుస్తోంది. హైటెక్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాబోతున్నా రు. వేడుకకు అవార్డులు గెలుచుకున్న వారితో పాటు టాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. అవార్డు విజేతలకు ఈ మెమెంటోను అందించనున్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 255 of 2019 in OA No. 68 of 2015
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. SK Ismail & another

To
(CD-1) Sri. SK Ismail, S/o Sri. S Abdul Rahim, D.No. 59-2-3/1, Ashok Nagar, Sunnapubatla Centre, Vijayawada, Krishna District.
(CD-2) Sri. Peesipati Naga Anjaneya Srinivas, S/o Sri. P Kasi Viswanath, D. No. 23-24-9, Sai Towers, B.S Street, S.Puram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **04.02.2020 in O.A No. 68/2015** for **Rs. 82,25,580/-** (Rupees eighty two lakhs twenty five thousand five hundred and eighty only) along with pendentallite and future interest **@ 13.75%** p.a compounded with monthly rests from **28.01.2015** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTY
(Property covered by Sale Deed bearing Document No. 8554/2010 dated 21.12.2010 registered at SRO-Quthbullapur, belonging 2nd Defendant i.e Sri. Peesipati Naga Anjaneya Srinivas) All that the part of Open land in Survey No. 285, admeasuring 4840 Sq.yrds or 4046.24 Sq.mtrs (out of total land admeasuring II 374 Sq.yrds or Ac. 2.14 Guntas) situated at Jeedimetla Village, under GHMC Circle, Quthbullapur Mandal, Ranga Reddy District, Telangana and bounded by; **East:** Part of Survey No. 285, **South:** H.T Lane 100' Wide Road, **West:** Part of Survey No. 285, **North:** Dhulapally Village Sivaru.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 819 of 2017 in OA No. 717 of 2016
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Smt. Badda Ganga Bhavani & others

To
(CD-1) Smt. Badda Ganga Bhavani, W/o Sri. Ravi Chandran, D.No. 20-3/2-21/1A, 2nd Lane, Ayodhya Nagar, Vijayawada, Krishna District.
(CD-2) Sri. Ravi Chandran, D.No. 20-3/2-21/1A, 2nd Lane, Ayodhya Nagar, Vijayawada, Krishna District.
(CD-3) Sri. Nimmagadda Rama Krishna, S/o Sri. Dakshina Murthy, D.No. 23-7-27A, Giri Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **06.04.2017 in O.A No. 717/2016** for **Rs. 95,01,617.80 Ps** (Rupees ninety five lakhs one thousand six hundred seventeen and eighty paisa only) along with pendentallite and future interest **@ 12%** p.a compounded with quarterly rests from **28.06.2016** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "A" PROPERTY
(Property covered under Sale Deed bearing Document No. 10602/2009 dated 21.11.2009 Registered at SRO-Sangareddy, belonging to 3rd Defendant i.e Sri. Nimmagadda Rama Krishna) Vacant residential site in an extent of 543.13 Sq.yrds bearing Plot No. 475, covered by Survey No. 157, situated at Ameenpur Village, Patancheru Mandal, SRO-Sangareddy, Medak District, Telangana and bounded by: **East:** Plot No. 474, **South:** 30 Feet Wide Road, **West:** Plot No. 476, **North:** Other's Land.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 257 of 2019 in OA No. 64 of 2015
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. Tirtnala Krishna Kishore & another

To
(CD-1) Sri. Tirtnala Krishna Kishore, S/o Sri. T Siva Rama Krishna, D.No. 23-35-41, Lakshminarayana, S.N Puram, Vijayawada, Krishna District.
(CD-2) Sri. Peesipati Naga Anjaneya Srinivas, S/o Sri. P Kasi Viswanath, D.No. 23-24-9, Sai Towers, B.S Street, S.Puram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **04.02.2020 in O.A No. 64/2015** for **Rs. 73,27,847/-** (Rupees seventy three lakhs twenty seven thousand eight hundred and forty seven only) along with pendentallite and future interest **@ 13.75%** p.a compounded with monthly rests from **28.01.2015** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTY
(Property covered by Sale Deed bearing Document No. 8554/2010 dated 21.12.2010 registered at SRO-Quthbullapur, belonging 2nd Defendant i.e Sri. Peesipati Naga Anjaneya Srinivas) All that the part of open land in Survey No. 285, admeasuring 4840 Sq.yrds or 4046.24 Sq.mtrs (out of total land admeasuring 11374 Sq.yrds or Ac. 2.14 Guntas) situated at Jeedimetla Village, under GHMC Circle, Quthbullapur Mandal, Ranga Reddy District, Telangana and bounded by: **East:** Part of Survey No. 285, **South:** H.T Lane 100' Wide Road, **West:** Part of Survey No. 285, **North:** Dhulapally Village Sivaru.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 937 of 2018 in OA No. 1042 of 2016
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. Rachuri Srinivasa Rao & another

To
(CD-1) Sri. Rachuri Srinivasa Rao, S/o Sri. R Narasimha Rao, D.No. 30-16-10A, V M Rangarao Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District-520003.
(CD-2) Sri. Dutta Ravi Babu, S/o Sri. Subba Rao, Flat No. 8, Ramakrishna Towers, Balaji Nagar, Vijayawada, Krishna District-520003.

Whereas in execution of Recovery Certificate dated **06.01.2018 in O.A No. 1042/2016** for **Rs. 48,35,926/-** (Rupees forty eight lakhs thirty five thousand nine hundred and twenty six only) along with pendentallite and future interest **@ 11.20%** p.a compounded with quarterly rests from **08.12.2016** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTY
(Property covered under Sale Deed bearing Document No. 11557/2009 dated 21.12.2009 registered at SRO-Sangareddy, belonging to 2nd Defendant i.e Sri. Dutta Ravi Babu) All that the part and parcel of open Plot No. 175 covered under Survey No. 158 admeasuring an extent of 300 Sq. Yards or 250.83 Sq.Mtrs situated at Ameenpur Village, Pathancheru Mandal, Medak District and bounded by: **East:** Plot No. 176, **West:** Plot No. 174, **South:** Plot No. 180, **North:** 30 Feet Wide Road.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 385 of 2023 in OA No. 720 of 2016
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Smt. Nimmagadda Nalini & another

To
(CD-1) Smt. Nimmagadda Nalini, W/o Sri. N Rama Krishna, D.No. 23-7-27A, Giri Street, S.N Puram, Vijayawada, Krishna District.
(CD-2) Smt. Nimmagadda Anasuya, W/o Sri. Dakshina Murthy, D.No. 23-7-27A, Giri Street, S.N Puram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **16.06.2023 in O.A No. 720/2016** for **Rs. 68,90,254/-** (Rupees sixty eight lakhs ninety thousand two hundred and fifty four only) along with pendentallite and future interest **@ 13.50%** p.a compounded with quarterly rests from **28.06.2016** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "A" PROPERTY
(Property covered under Sale Deed bearing Document No. 1156/2010 dated 11.03.2010 Registered at SRO-Vijayawada, belonging to 2nd Defendant i.e Smt. Nimmagadda Anasuya) RC Building bearing Door No. 21-10-29 in an extent of 443.33 Sq.yards covered by R.S No. 145, situated at Municipal Ward No. 16, Present Ward No. 14, Old Assessment No. 18435A, New Assessment No. 1296 Srinagar Colony, Vijayawada Sub-Registry, Vijayawada, Krishna District and bounded by **East:** Municipal Corporation Road, **South:** Property belongs to V Subba Raju, **West:** Property belongs to Vandanapu Satyanarayana, **North:** Property belongs to Patibandla Kanakaiah.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 1135 of 2018 in OA No. 688 of 2014
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. P Srinivasa Raju & another

To
(CD-1) Sri. P Srinivasa Raju, S/o Sri. P Bhaskara Raju, Flat No. 14A, Rammohan Enclave, Near RTC Workshop, Bhavanipuram, Vijayawada, Krishna District.
(CD-2) Sri. KVSS Satyam, H No. 3-12-25/A, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.

Whereas in execution of Recovery Certificate dated **20.05.2022 in O.A No. 688/2014** for **Rs. 51,68,759.80 Ps** (Rupees fifty one lakhs sixty eight thousand seven hundred fifty nine and eighty paisa only) **(i.e. 23,58,843/-** with future interest **@ 11.75% p.a** and **Rs. 28,09,916.80 Ps** with future interest **@ 13.50% p.a)** along with pendentallite and future interest compounded with monthly rests from **01.12.2014** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTY
(Property belongs to 1st Defendant i.e Sri. K.V.S.S Satyam covered under Sale Deed bearing Document No. 1038/2008 dated 29.02.2008 registered at SRO-Saroornagar) All that the residential Open Plot bearing No. 35 (Part), in Survey No. 79, 80, 85 & 86 admeasuring 250.00 Sq.yrds or 209.00 Sq.mtrs, Ward No. 5, Block No. 5, situated in Saheb Nagar Khurd Village, Hayath Nagar Revenue Mandal, under L.B Nagar Municipality, SRO-Saroornagar, Ranga Reddy District, Telangana and bounded by: **North:** Plot No. 35 (Part), **South:** Neighbour's House, **East:** Radio Station Site, **West:** 30 Feet Wide Road.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 253 of 2019 in OA No. 65 of 2015
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. SK Mastan Vali & another

To
(CD-1) Sri. SK Mastan Vali, S/o Madarsaheb, Flat No. 8, Ramakrishna Towers, Balaji Nagar, Krishna Lanka, Vijayawada, Krishna District.
(CD-2) Sri. Peesipati Naga Anjaneya Srinivas, S/o Sri. P Kasi Viswanath, D.No. 23-24-9, Sai Towers, B.S Street, S.Puram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **04.02.2020 in O.A No. 65/2015** for **Rs. 82,36,868/-** (Rupees eighty two lakhs thirty six thousand eight hundred and sixty eight only) along with pendentallite and future interest **@ 13.75%** p.a compounded with monthly rests from **28.01.2015** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTY
Property covered by Sale Deed bearing Document No. 8554/2010 dated 21.12.2010 registered at SRO Quthbullapur, belonging 2nd Defendant i.e Sri. Peesipati Naga Anjaneya Srinivas) All that the part of Open land in Survey No. 285, admeasuring 4840 Sq.yrds or 4046.24 Sq.mtrs (Out of total land admeasuring 11374 sq.yards or Ac. 2.14 Guntas) situated at Jeedimetla Village, under GHMC Circle, Quthbullapur Mandal, Ranga Reddy District, Telangana and bounded by; **East:** Part of Survey No. 285, **South:** H.T Lane 100' Wide Road, **West:** Part of Survey No. 285, **North:** Dhulapally Village Sivaru.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 02nd June 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 61 of 2016 in OA No. 529 of 2013
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. P Srirama Raju & others

To
(CD-1) Sri. P Srirama Raju, Plot No. 581, HMT, Swarnapuri, Miyapur, Hyderabad.
(CD-2) Sri. Velagadurthy Murali Gopala Krishna, Matlam Village, Kruthivennu Mandal, Krishna District.
(CD-3) Sri. Tirumani Venkateswarulu, Matlam Village, Kruthivennu Mandal, Krishna District.
(CD-4) Sri. Chekuri Vijay Rama Raju, Kalidindi Mandal, Aruteegalapadu Village, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **23.12.2022 in O.A No. 529/2013** for **Rs.1,99,60,970.80 Ps** (Rupees one crore ninety nine lakhs sixty thousand nine hundred seventy and eighty paisa only) along with pendentallite and future interest **@ 13.75%** p.a compounded with quarterly rests from **30.12.2013** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTY
(Property belongs to 1st Defendant i.e Sri. P Srirama Raju, covered under Sale Deed bearing Document No. 12209/2010 dated 21.12.2010 registered at SRO-Quthbullapur) All that the Open land admeasuring 1000 Sq. Yrds or 836.10 Sq.mtrs out of 1500 Sq.yrds in Northern side of the land (Part) in Survey No. 94 Part, situated at Nizampet Village, Quthbullapur Mandal, SRO-Quthbullapur, Ranga Reddy District, Telangana and bounded by: **East:** Part of Land belongs to N Kanaka Praveen Kumar, **West:** 40 Feet Wide Road, **South:** Open land belongs to Sri. P Srirama Raju, **North:** 40 Feet Wide Road.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 31th May 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM NO. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 811 of 2017 in OA No. 747 of 2016
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri. Pothuraju Srinivasa Rao & another

To
(CD-1) Sri. Pothuraju Srinivasa Rao, S/o Sri. Malleswara Rao, D.No. 30-9-22, Sailakshmi Nilayam, Satyanarayanapuram, Vijayawada, Krishna District.
(CD-2) Sri. Nimmagadda Venugopal, S/o Sri. Dakshina Murthy, D.No. 23-7-27A, Giri Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated **05.05.2017 in O.A No. 747/2016** for **Rs.89,39,218.80 Ps** (Rupees eighty nine lakhs thirty nine thousand two hundred eighteen and eighty paisa only) along with pendentallite and future interest **@ 11.25%** p.a compounded with quarterly rests from **04.07.2016** till realization / date of payment and the cost become due against you forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE "B" PROPERTIES
Item No.1 (Property covered under Sale Deed bearing Document No. 230/2010 dated 18.01.2010 registered at SRO Sangareddy, belonging to the 2nd Defendant i.e Sri. Nimmagadda Venugopal) All that part and parcel of the property bearing Open Plot No. 228 in Survey No. 157, admeasuring 300 Sq.yrds or 250.83 Sq.mtrs situated at Ameerpur Village, Patancheru Mandal, SRO-Sangareddy, Medak District, Telangana and bounded by: **East:** Plot No. 227, **South:** 40 Feet Wide Road, **West:** Plot No. 229, **North:** Plot No. 223. **Item No. 2** (Property covered under Sale Deed bearing Document No. 389/2010 dated 22.01.2010 registered at SRO-Sangareddy, belonging to the 2nd Defendant i.e Sri. Nimmagadda Venugopal) All that part and parcel of the property bearing Open Plot No. 220 in Survey No. 157, admeasuring 300 Sq.yrds or 250.83 Sq.mtrs situated at Ameerpur Village, Patancheru Mandal, SRO- Sangareddy, Medak District, Telangana and bounded by: **East:** Plot No. 176, **South:** Plot No. 180, **West:** Plot No. 174, **North:** 30 Feet Wide Road.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 29th May 2025)
(Avasarala Anil) - Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam.

కష్టేఫలి



కొండాపురం అనే ఊరిలో కర్ణ అనే కుర్రాడు నివసిస్తున్నాడు. అతడు చాలా పేదవాడు. తినడానికి తిండి, వేసుకోవడానికి బట్టలు ఉండేవి కావు. కర్ణకి ధనవంతుడు కావాలని కోరిక. వాళ్ళ ఊరిలో ఒక పెద్ద కొండ ఉంది. ఆ ఊరిలో నివసించే ప్రజలందరూ ఆ కొండ చివరి వరకు ఎక్కితే చాలా ధనవంతులు అవుతారని నమ్ముతారు. ఆ కొండ చాలా పెద్దగా ఉంటుంది. ఆ కొండ ఎక్కడానికి కనీసం మూడు రోజులు పడుతుంది. అందరూ ఎక్కడానికి ప్రయత్నం చేసేవారు. కానీ మధ్యలో కిందికి వచ్చేసేవారు. కర్ణ మాత్రం ఆ కొండ చివరి వరకు ఎక్కాలని పట్టుదలతో ఉన్నాడు. ఒకరోజు ఆ కొండ ఎక్కాలని మూడు రోజులకు సరిపడా చపాతీలు, నీళ్లు తీసుకొని కొండెక్కడం ప్రారంభించాడు. మధ్యలో ఎన్నో ముళ్ళ పొదలు అడ్డొచ్చాయి. అయినా అతని ప్రయాణం మాత్రం ఆపలేదు. ఎండకి, చలికి, వానకి తట్టుకొని చివరి వరకు చేరుకున్నాడు. అయితే అందరూ అనుకున్నట్లు కర్ణ ధనవంతుడు కాలేదు. కానీ, అతనిలో గొప్ప మార్పు వచ్చింది. 'కొండ ఎక్కినంత మాత్రాన ధనవంతులం కాము' అని గ్రహించాడు. 'పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం' అని తెలుసుకున్నాడు. అప్పటినుండి చేతనైన పని చేసుకుంటూ సంతోషంగా ఉన్నాడు.

- జి. వైష్ణవి, 8వ, తరగతి
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొండపాక.



లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ వృత్తాకారంలో కొన్ని అంకెలు, సంఖ్యలు ఇచ్చాం కదా! వాటిల్లో కొన్ని వృత్తాల్లో జవాబులు మీరు రాయాలి. క్లూ ఆధారంగా ట్రై చేయండి.

నేను గీసిన బొమ్మ

ఎం. అభినవ్,
3వ తరగతి,
అరవింద హైస్కూల్,
కుంచనపల్లి, గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

23న ఐఓసి అధ్యక్షురాలిగా కిర్స్టీ బాధ్యతల స్వీకరణ

లాసన్నె: అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం(ఐఓసి) 10వ అధ్యక్షురాలిగా కిర్స్టీ కోవెంట్రీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐఓసి 9వ అధ్యక్షుడు థామస్ బాచ్ పదవీ కాలం ఈనెల 23తో ముగియనుంది. లాసన్నెలోని ఒలింపిక్స్ హౌస్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో థామస్ బాచ్‌నుంచి కిర్స్టీ పూరిస్థాయి అధ్యక్షురాలిగా బాధ్యతలు అందుకోనున్నారు. 2013లో బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన ఐఓసి 125వ సెషన్‌లో 9వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎనిమిదేళ్లపాటు సుదీర్ఘంగా పనిచేసిన బాచ్.. ఆ తర్వాత 2021లో మరో నాలుగేళ్లకు ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయ్యారు. మార్చి 2025లో గ్రీస్‌లో జరిగిన 144వ ఐఓసి సెషన్‌లో ఆయన జీవితకాల ఐఓసి గౌరవ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. దీంతో 10వ ఐఓసి అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగాల్సి ఉన్నా.. జింబాబ్వేకు చెందిన కిర్స్టీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జూన్ 23తో థామస్ బాచ్ పదవీకాలం ముగియనుంది.

అలలపై అమ్మ ప్రయాణం..

అమ్మ ఏం చేస్తుంది.. అని ఎవరైనా అడిగితే 'అమ్మ వంట పని చేస్తుంది. బట్టలు ఉతుకుతుంది.. ఇంటి పని చేస్తుంది..' అని చాలామంది చెబుతారు. అయితే, అమ్మ ఏం సాధించింది.. అంటే మాత్రం చాలామంది నుండి సమాధానం రాదు. కానీ అమ్మ సాధించలేనిది ఏదీ లేదు. అమ్మ పిల్లల ఆలనాపాలనా చూసుకోగలదు. ఇంటిని నడపగలదు. కుటుంబానికి అండగా నిలబడగలదు. కాస్తంత ప్రోత్సాహమిస్తే ఎన్నో అద్భుతాలను కూడా సృష్టించగలదు. అలాంటి అమ్మే తెలంగాణకి చెందిన 43 ఏళ్ల క్వీనీ విక్టోరియా.

టైలరింగ్ వృత్తి చేసుకునే సాధారణ గృహిణి విక్టోరియా. ఒకప్పుడు ఆమె పరిచయం ఇంతవరకే. కానీ ఇప్పుడు.. విక్టోరియా దేశవిదేశాల్లో స్విమ్మింగ్ పోటీల్లో అనితర ప్రతిభ చూపుతున్నారు. పతకాలెన్నింటినో సాధిస్తున్నారు. ఆశ్చర్యకకర విషయమేమంటే ఆమె తన 38 ఏళ్ల నుండే ఈత పోటీల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. 'నేర్చుకోవడానికి వయసు అడ్డంకి కాద'నే ఆమె పాల్గొన్న ప్రతి పోటీ తన పేరు మీద ఓ రికార్డుని సృష్టిస్తోంది. ఈ ఏడాది జనవరిలో నేషనల్ స్విమ్మర్ అయిన తన 22 ఏళ్ల కొడుకు స్టీఫెన్‌తో కలిసి ముంబయి సముద్ర గర్భంలో మాండ్వా నుండి గేట్ వే ఆఫ్ ఇండియా వరకు, గోవా జలాల్లో 'సే టు నో డ్రగ్స్, 'సేవ్ అవర్ ఇండియన్ ఓషన్స్' పేరుతో 18 కి.మీ ఈదారు. ఈ ఘనత సాధించిన తొలి తల్లీ-కొడుకుగా ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. ఈ ఘనత అంత తేలికగా రాలేదు. ఆర్థికంగా భారమైన ఈ విన్యాసాల్లో పాల్గొనడం అంత ఆషామాషీ కాదు. అయినా విక్టోరియా సాధించారు. 'నేను సాధించాలి అనుకున్నాను.. సాధించాను' అంటూ గుండెలనిండా నింపుకున్న ఆత్మవిశ్వాసం ఆమెది. బుధవారం నాడు విజయవాడ కృష్ణా నది బర్మ్ పార్కులో 'వరల్డ్ రికార్డ్ ఫ్లోటింగ్ యోగా' కార్యక్రమంలో ఆమె పాల్గొంటున్నారు.

మహబూబ్ నగర్ అమంగళ్‌లో నివసించే విక్టోరియా ఈత సాధన చేసేందుకే హైద్రాబాద్ కాచీగూడకి షిఫ్ట్ అయ్యారు. ఈత పట్ల ఆమెకి చిన్నప్పుడే ఇష్టం ఏర్పడింది. 'నా చిన్నప్పుడు మా అమ్మమ్మ తాతయ్య మహబూబ్ నగర్ ఆత్మకూర్‌లో వుండేవారు. తాతయ్య పొలంలో ఓ వ్యవసాయ బావి ఉండేది. నాకు 9 ఏళ్లప్పుడు తాతయ్య అందులో ఈత నేర్పించారు. ఆడపిల్లలు, మగపిల్లలకు సమానంగా ఈత, సైకిల్ నేర్చుకోవాలని ఆయన ఎప్పుడూ చెప్పేవారు. అలా తాతయ్య ప్రోత్సాహంతో బావిలో ఈత నేర్చుకున్నాను' అని విక్టోరియా తన బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. చదువులో కూడా చురుగ్గా ఉండే ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇంటర్మీడియట్ వరకే చదువు ఆపేసి వివాహం చేసుకోవాల్సి వచ్చింది.

సాధారణ మధ్యతరగతి కుటుంబం

ఓ సాధారణ ప్రైవేటు కంపెనీలో పనిచేసే భర్తకి ఆర్థికంగా అండగా ఉండేందుకు మిషన్ కుట్టేవారు విక్టోరియా. ప్రైవేటుగా విద్యనీ కొనసాగించారు. ఇద్దరు పిల్లల తల్లిగా, కుటుంబానికి వెన్నుదన్నుగా ఉండే ఆమె ఎప్పుడూ పిల్లల కెరియర్ కోసం తపించేవారు. అలా పిల్లల కోసం స్విమ్మింగ్ పూల్‌కి వెళ్లిన ఆమె, అనుకోకుండా అక్కడ జరిగిన ఓ పోటీలో పాల్గొన్నారు. అందులో మొదటి బహుమతి పొందారు. ఆ రోజు నుండి ఇప్పటివరకు పిల్లలతో పాటు తనూ ఈదుతున్నారు. పోటీల్లో పాల్గొని బహుమతులు సొంతం చేసుకుం టున్నారు. ఓ సాధారణ మధ్య తరగతి గృహిణి సాధించిన ఈ విజయం అంత సులువుగా రాలేదు. తన ప్రయాణం గురించి ఆమె ఏం చెప్పారంటే..

'ఆసక్తి ఉన్న పిల్లలకు ఈత పోటీలు నిర్వహిస్తామని పిల్లల స్కూలు వాళ్లు ప్రకటించారు. అప్పుడు మేం బెంగళూరులో ఉండేవాళ్లం. పిల్లలకు ఈత నేర్పించాలని తెలంగాణకి వచ్చాను. తాత గారి ఇంటికి వెళ్లి అక్కడి బావిలో నేనే స్వయంగా ఈత నేర్పించాను. అలా సెలవుల్లో ఈత నేర్చుకున్న పిల్లలకు అది బాగా నచ్చింది. నిరంతర సాధన చేస్తామని చెప్పారు. అప్పటి నుండి స్విమ్మింగ్ పూల్‌కి పంపించాం. పిల్లలను తీసుకుని వెళ్తున్న నేను, కాస్తంత ఉత్సాహంగా ఉంటుందని వాళ్లతో పాటు నేను కూడా సాధన చేసేదాన్ని. ఒకసారి ఈత పోటీల కోసం పిల్లలను తీసుకెళ్లాను. అక్కడ పెద్ద వాళ్లు కూడా స్విమ్మింగ్ డ్రెస్‌లో ఉన్నారు. ఆ రోజు జరిగిన పోటీల్లో పాల్గొనమని నా భర్త కూడా నన్ను ఎంతో ప్రోత్సహించారు. అప్పటికప్పుడు ఇంటికెళ్లి డ్రెస్ తీసుకొచ్చారు. ఆ పోటీల్లో నాకే ప్రథమ బహుమతి వచ్చింది. అప్పటికి నేను ఏ కోచ్ దగ్గర శిక్షణ తీసుకోవడం లేదు. తాతయ్య నేర్పించిన ఈతే నన్ను పాల్గొనేలా చేసింది. అలా నా ఈత ప్రయాణం మొదలైంది' అని ఆమె తన కెరియర్ తొలినాళ్లని గుర్తుచేసుకున్నారు.

కోచ్‌ల ప్రోత్సాహం..

2018 నుండి ఈతలో ప్రతిభ చూపిస్తున్న విక్టోరియా తనకు మెళకువలు నేర్పిన కోచ్‌లను ఎప్పుడూ గుర్తుచేసుకుంటారు. తెలంగాణకి చెందిన దినేష్, సంతోష్ చారి, విజయవాడకి చెందిన రాధిక గురించి తరచూ తన ఇంటర్వ్యూల్లో ప్రస్తావిస్తారు. ముఖ్యంగా తనకి ఓపెన్ వాటర్ స్విమ్మింగ్‌లో తర్ఫీదు ఇచ్చిన రాధిక గారి గురించి, అందుకు అవకాశం ఇచ్చిన మంగళగిరి ఉండవల్లి 'ఆక్వా డెవిల్స్' గురించి చాలాసార్లు చెప్పారు.

ఫండ్స్ లేవు..

ఇన్ని ఘనతలు సాధించిన విక్టోరియా నిధుల కొరతతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. 'ఫండ్స్ లేక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకి నమోదు చేసుకోలేద'ని చెప్పారు. స్విమ్మింగ్ కాస్ట్యూమ్స్ చాలా ఖరీదుతో కూడుకున్నవి. కాళ్లకి ధరించే క్యాప్స్ రూ.లక్షల్లో ధర పలుకుతాయి. వాటితో ఈదితేనే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే సత్తా వస్తుంది. అందుకే విక్టోరియా తనకు ఆర్థికంగా ఎవరూ సాయం చేయకపోయినా ఒకానొక సందర్భంలో బంగారం తాకట్టు పెట్టిమరీ వాటిని కొని సాధన చేశారు.

విజయాల జాబితా

విక్టోరియా ఈత ప్రయాణం బావులు, కాలువలు, నదులు, సముద్రాలు దాటి మహాసముద్రాల వరకు చేరింది. గతేడాది జూన్‌లో ఇంగ్లాండ్ నుండి ఫ్రాన్స్ వరకు ఇంగ్లీష్ కెనాల్ ఈదారు. 8 మంది సభ్యులు గల బృందంతో 12-14 డిగ్రీల అత్యల్ప టెంపరేచర్ గల ఈ అంతర్జాతీయ జలాల్లో ఏకబిగిన 71 కి.మీ ఈదారు. ఈ ఛాలెంజ్‌ని అధిగమించేందుకు ఆ బృందానికి 60 గంటల 50 నిమిషాలు పట్టింది. గడ్డ కట్టే నీరు, అధిక ఆటుపోట్లు, అలసటతో పోరాడుతూనే విక్టోరియా ఈ విజయం సాధించారు.

'సముద్రగర్భంలో ఉండే జలచరాలు తనని తాకినా ఎక్కడా భయపడకుండా తన ప్రయాణాన్ని కొనసాగించాన'ని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంకా 'నేను ఈ సవాల్‌ని స్వీకరించే సమయానికి నా వయసు 43 ఏళ్లు. ఈ వయసులో కూడా మహిళలు విజయాలు సాధించవచ్చు' అని నిరూపించాలనుకున్నాను. నిరూపించాను' అంటున్న విక్టోరియా 2019లో టర్కీ మాస్టర్స్ ఇంటర్నేషనల్ ఇన్విటేషనల్ మీట్‌లో, 2023లో కైరో వరల్డ్ అండర్ వాటర్ ఫిన్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్, అదే ఏడాది సెర్బియా ఓపెన్ వాటర్ పోటీల్లో పాల్గొన్నారు. అండర్ వాటర్ స్విమ్ చేసిన మొట్టమొదటి దక్షిణాది మహిళగా విక్టోరియా పేరు రికార్డులకెక్కింది. ప్రపంచ పోటీల్లో రెండు సార్లు వెండిపతకాలు సాధించి విదేశీ గడ్డపై దేశ పతాకాన్ని ఎగురవేశారు.

సమాజసేవలోనూ..

గృహిణిగా, తల్లిగా, భార్యగా, ఫ్యాషన్ డిజైనర్‌గా.. అన్ని బాధ్యతలను సమర్థవంతంగా పోషిస్తున్న విక్టోరియా సమాజ సేవలో కూడా ముందుంటున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలతో భాగమై తన వంతు సాయం చేస్తున్నారు. అక్కడ పిల్లలకు స్విమ్మింగ్ నేర్పించడం విధిగా పెట్టుకున్నారు. ఈ ప్రయాణంలో కూతురు ఎలిజబెత్, కొడుకు స్టీఫెన్, భర్త అనిల్‌కుమార్ ఆమెకు ఎంతో మద్దతు ఇస్తున్నారు. కరోనా సమయంలో సైకిల్‌పై ప్రయాణించి రోగులకు, వాళ్ల బంధువులకు ఆహారపొట్లాలు అందించారు. సంకల్పం బలంగా ఉంటే అనితర సాధ్యాలు కూడా సుసాధ్యాలు అవుతాయి అనడానికి విక్టోరియా నిదర్శనం.

- జ్యోతిర్మయి

Government of India

ఆధునిక మౌలిక సదుపాయాలతో దేశ నిర్మాణం

జాతీయ జలమార్గాలు 5 నుంచి 111కు పెరిగాయి. 2024లో రికార్డు స్థాయిలో 145కు పైగా ఎంఎంటీ కార్గో రాకపోకలు జరగగా, 2014లో దీనికి 8 రెట్ల మేర కార్గో రాకపోకలు నమోదయ్యాయి.

'సాగర్‌మాల పథకం'లో భాగంగా రూ.1.41 లక్షల కోట్లకు పైగా విలువైన 272 ప్రాజెక్టులు పూర్తి: కోస్తా ప్రాంత మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి సాధనలో ఓడరేవులకు ప్రధాన భూమిక ఉండే దార్శనికతకు బలం

ప్రపంచంలో అతి ఎత్తయిన రైలు ఆర్చ్ బ్రిడ్జ్ 'చినాబ్ బ్రిడ్జి'తో పాటు, 10,000కు పైగా అడుగుల ఎత్తుతో ప్రపంచంలోనే అతి పొడవైన హైవే సొరంగం 'అటల్ టనల్' భారత్‌లో నిర్మాణం

విమానాశ్రయాలు రెండు రెట్లకు మించి పెరిగాయి: 2014లో 74 ఉంటే ఇప్పుడు 162 కు చేరాయి

'ఉడాన్ పథకం' వచ్చాక 1.5 కోట్ల మందికి పైగా చౌక విమాన ప్రయాణాలు చేశారు

'సేవలు 5 నగరాల నుంచి 23 నగరాలకు విస్తరించాయి. మెట్రో నెట్‌వర్క్ 2014లో 248 కి.మీ. ఉంటే, ప్రస్తుతం 1000 కిలోమీటర్లు పైనే ఉంది.



66 లక్షల కి.మీ. కు పైగా పొడవుతో భారత్‌లో ప్రపంచంలో కెల్లా రెండో అతి పెద్ద రోడ్ నెట్‌వర్క్

జాతీయ రహదార్లు 91,000 కి.మీ. నుంచి 60 శాతానికి పైగా వృద్ధితో 1.46 లక్షల కి.మీ.కు చేరిక

99 శాతం గ్రామీణ రహదార్లు సంధానం

CBC 37101/13/0008/2526

142 ప్రపంచ శ్రేణి 'వందే భారత్ రైలు' సేవలు ఆధునిక రైల్వేకు ప్రతీక: రైలు ప్రయాణం వేగవంతం, సౌకర్యయుక్తం

ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రారంభం కావడంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నేరు రైలు సంధానం కల సాకారం

'అమృత్ భారత్ స్టేషన్ల పథకం'లో భాగంగా పురోగమిస్తున్న 1300కు పైగా రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులు: ఆధునికంగాను, సౌకర్యవంతంగాను మారుతున్న స్టేషన్ల రూపురేఖలు

Viksit Bharat ka Amrit Kaal
Seva, Sushasan, Garib Kalyan ke
11 SAAL

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68